Reg. No. 1118.
విడిపత్రిక ఒక అణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 29-5-1945 No. 48

"లోకశాంతికి ఆగ్నేయాసియా శాంతి అవసరము"

అగ్రరాజ్యాల విభేదాలు

బ్రిటన్ రష్యా సంబంధాల భవిష్యత్తు

రష్యా విదేశాంగమంత్రికి బ్రిటిష్ విదేశాంగమంత్రి హితవు

లండన్, మే 27: రష్యా, బ్రిటన్ విధానముల వైరుధ్యము హెచ్చుతూ ఉన్నది. ఆక్రమిత జర్మనీ విషయములో నేమి, ఆస్ట్రియా, పోలెండ్, ట్రీస్టీల విషయములో నేమి బ్రిటన్‌కో, రష్యాకూ మనస్సులు కలిసినట్లు కనుపించదు. ఆంగ్లో సోవియట్ ఒడంబడిక తృతీయ వార్షిక సందర్భములో బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్ రష్యా విదేశాంగమంత్రి మొలటోవ్‌కు పంపిన సందేశములో సద్భావనకంటె, సాభిప్రాయ, హెచ్చరికలూ ఎక్కువగా కనుపిస్తూ ఉన్నవి.

ఇదివరలో రష్యా అంటే చాలా అనుకూలంగా ఉండే బ్రిటిషుపత్రికలున్నూ ఇప్పుడు సోవియట్ సంకల్పములను శంకిస్తూ, సోవియట్ విధానమును తీవ్రముగా విమర్శిస్తూ ఉన్నవి.

సోవియట్‌పత్రికలున్నూ పోలెండ్ ట్రీస్టీ విషయములో నిర్మొగమోటముగా పాశ్చాత్య దేశాల విధానాన్ని విమర్శిస్తూ ఉన్నవి. మున్ముందు ఏర్పడగల విభేదములనుగురించి పాశ్చాత్య రాజ్యాలను హెచ్చరించుచూ ప్రధానవ్యాసములను వ్రాసినవి.

ఈడెన్ సందేశం:

"యూరప్‌లో శాంతి స్థిరంగా ఉండాలి అంటే మనం ఇతర మిత్రరాజ్యాల అక్కరలను లక్ష్యపెట్టాలి. మనం అదనపు ప్రాంతాలను కాంక్షించరాదు. ఇతరరాజ్యాల స్వంతవ్యవహారాలలో మనం జోక్యం కలిగించుకోరాదు."

అని బ్రిటిషు విదేశాంగమంత్రి ఆంటోని ఈడెన్ బ్రిటన్ - రష్యా పరస్పర సహాయ, సహకార ఒడంబడిక మూడవ వార్షికోత్సవ సంవత్సరంలో రష్యా విదేశాంగ మంత్రి మొలటోవ్‌కు పంపిన సందేశములో ప్రకటించినాడు.

బ్రిటన్ రష్యాలు ఈ ఒడంబడిక, రదితర ఒడంబడికల తత్వమును సర్తించి తదనుగుణంగా ప్రవర్తించితే యూరప్‌లో స్థిరమైన శాంతి ఏర్పడగలదనీ యూరప్ అభివృద్ధి చెందగలదనీకూడా ఈడెన్ సందేశములో తెలియచేసినాడు.

బ్రిటిష్ పత్రికలు:

"సోవియట్ తెరవెనుక" అనే శీర్షికను మాంచెస్టర్ గార్డియన్ డిప్లమాటిక్ విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

"జర్మనీలో రష్యా అవలంబిస్తూన్న విధానమువల్ల అతిదారుణమైన ప్రమాద తత్వం ఉత్పన్నంకాదా? ఇది మిత్రరాజ్యాల పద్ధతికి పూర్తిగా వ్యతిరేకము కాదా? జర్మనీకి సంగీత కాలక్షేపాలను ప్రసారం చేయకూడదని మిత్రరాజ్యాల మధ్య ఒడంబడిక ఉన్నా రష్యనులు బర్లిన్ రేడియోద్వారా జర్మన్ సంగీతాన్ని ధారాళంగా ప్రసారం చేస్తూవున్నారు.

జర్మన్ ప్రజల క్షేమం మార్షల్ స్టాలిన్ను నిరంతరం కలవరపెడుతూనే వుంది అనీ, జర్మనీని ఇతర దేశాలతోబాటు సమానస్థితిలోకి తీసుకురాగలిగింది రష్యాయే అనీకూడా బర్లిన్ రేడియోద్వారా ప్రసారం జరుగుతూ వుంది. ఇప్పుడే ఫ్రిస్కో సభలో ప్రాతినిధ్యం లభించక పోయినందువల్ల విచారింప నవసరంలేదని కూడా సెలవిస్తున్నారు. పైగా రష్యనులు, జర్మన్ ప్రజలలో కలసి సాయిలా పాయిలాగా కాలక్షేపం చేస్తూఉన్నారని కూడా వార్తలు వస్తూవున్నాయి."

విధానాల తేడా:

న్యూ స్టేట్స్‌మన్ అండ్ నేషన్ పత్రిక ఇలా వ్రాస్తున్నది:

"నాజీయేతర జర్మన్ ప్రజల ప్రాపకాన్ని సంపాదించటానికి తగినట్లు రష్యా విధానం ఏర్పాటైనది. బ్రిటన్, అమెరికా అధికారులు జర్మనీ పునరుద్ధరణ విషయంలో ఏమీ చేయకూడదని నిశ్చయించుకున్నారు. రష్యా ఆక్రమణలో ఉన్న పశ్చిమప్రాంతంలో పరిస్థితులు అభివృద్ధి పరంపరగానూ, ఉత్సాహకరంగానూ ఉండి, బ్రిటను అమెరికాల అధీనములో ఉన్న ప్రాంతాలలో అన్నపానాదులు లేక ప్రజలు అల్లాడుతూవుంటే భవిష్యత్తులో అది మా ప్రమాదకరంగా ఉంటుంది."

సోవియట్ ధోరణి

సోవియట్ ఉద్యమ నేత ... బ్రిటిషు పత్రికలలో ప్రకటించబడిన మార్షల్ స్టాలిన్, మొలటోవ్‌తో ప్రసంగం ... రష్యను పత్రికలు ట్రీస్టీ, పోలెండు, సోవియట్ విదేశాంగ విధానం ఉద్యోగ విషయాలపై కొంచెం వ్యాఖ్యానాలు చేసినవి.

బ్రిటను, అమెరికాలలో అధిక సంఖ్యాకులు బ్రిటన్, రష్యా, అమెరికా సహకారాన్ని కష్టతరం చేయగల ... సూచిస్తుండగా,

ఫాసిస్టు ప్రతిఘాతశక్తులు యూరప్‌లో శాంతిస్థాపనను భగ్నంచేయ ప్రయత్నిస్తూ ఉన్నవని ప్రావ్దా పత్రిక వ్రాసింది. లండన్‌లోని పోలిష్ ప్రభుత్వమున్నూ ఈ ప్రతిఘాత శక్తులలో చేర్చబడిందనుటకు సందేహంలేదు.

పోలిష్ సమస్యవిషయంలో దాపరికం లేకుండా విమర్శచేసే 'రెడ్ స్టార్' పత్రిక ఒకవ్యంగ్యచిత్రాన్ని ప్రకటించింది. సోస్నోకోస్కీ, ఆండర్సు, కొమెరవిస్కీలు మాస్కోపై దాడిచేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఈ వ్యంగ్య చిత్రం చూపుతూవుంది. రష్యాపై యుద్ధం సాగించడానికి ప్రయత్నిస్తున్న వీరికి బ్రిటిషు పత్రికలు, బ్రిటిషు ధనికులు పరోక్షంగా తోడ్పడటం ఆశ్చర్యంగా ఉందని ఈ పత్రిక వ్రాసింది. శాంతిని కాంక్షించు వారందరికీ ఇంకెన్నాళ్లు బి. బి. సి. నుంచి వీరిలా ప్రచారం సాగించుతారు అని ప్రశ్నించవలసియున్నది అని కూడా రెడ్ స్టార్ ప్రకటించింది.

రష్యా విదేశవిధానం గురించి ప్రావ్దా పత్రిక ఇలా వ్రాస్తోంది.

"సోవియట్ విదేశాంగ విధానం విస్పష్టమైనది. తప్పొప్పులు అంటూ ఏవీ లేవు."

మునిగిపోయిన ఫాసిస్టు నౌకను రక్షించడానికి జరిగిన విఫలప్రయత్నమే నాజీల దుర్భర పరిపాలన పద్ధతి అని ప్రావ్దా ప్రశ్నిస్తోంది. సోవియట్ విదేశాంగ విధానంచూచి కలవరపడేవారు ఇంకా జర్మనీలో ఎంతమంది నాజీలు స్వేచ్ఛగా తిరుగుతున్నారనే విషయాన్ని గుర్తించరేం, అని కూడా ఈ పత్రిక అడుగుతూవుంది.

ట్రీస్టీ విషయమై కూడా మార్షల్ టిటోకు అనుకూలమైన ఒక వ్యాసాన్ని ప్రావ్దా పత్రిక ప్రకటించింది.

బ్రిటిష్ ప్రభుత్వానికి 'టైమ్స్' హెచ్చరిక

"బ్రిటన్ భారతదేశాల సఖ్యతకు వెంటనే ప్రయత్నించాలి"

లండన్, మే 28: చర్చిలు కొత్తదొరతనపు మొదటివిధి భారత విషయమైన నిర్ణయం తేల్చటమనీ, ఇదే నవరు ప్రభుత్వానికి మొదటి పరీక్ష అనీ లండను టైమ్సు నేటి సంపాదకీయంలో వ్రాసింది. ప్రభుత్వపు పార్టీ ఏర్పాట్లలో ప్రసక్తి లేనివిధాన భారత విషయమై జాతీయ విధానం నిర్ణయించవలసిందిగా, టిన్నవిస్తూ ఇలా వ్రాసింది: ఇప్పటి రాజ్యాంగంవల్ల రాజకీయ స్వాతంత్ర్యం మిక్కిలిగా లభించ గలిగేలాగున భారత రాజ్యాంగ శాసనం సవరించాలి. ఇందుకు పూర్వనిర్ణయించుకోవాలి. వైస్రాయి శాసనము బట్టి సర్వవిధాలా స్వపరిపాలనాధికారం పెంపొందించే కృషి ఆయన నెత్తిన పెట్టాలి. అందునిమిత్తం ఆయనకు యుక్తమనిపించినట్లు ప్రవర్తించే స్వతంత్రం ఉండాలి. భారత రాజకీయాలనే నదిలో ఎన్నో పాయలు వేగం ప్రవహించి పోతున్నవి. వైట్‌హాల్‌లో మంత్రులు కూచుని తలపంకిస్తూ వాటి అనుపానాలు తెలుసుకుంటూ ఉంతగానే ఈ పాయలలో వలుల తబుచు మారిపో తున్నవి. కనుక అక్కడి వైస్రాయి ఎప్పటికప్పుడు వివేచించుకొని ప్రవర్తించే స్వాతంత్ర్యం ఉండవలెను.

నిర్ణయావసరం

భారత స్వరాజ్య విషయమైన బ్రిటిష్ వారి నిశ్చయ బుద్ధినిగురించి ఆదేశంలో అనుమానాలున్నవి. బ్రిటిష్ ఓటర్లకు వచ్చే బాటుగా బ్రిటిషు పార్టీలు పోటీపడి ఒక విధానం తేలుస్తారనీ, అందువల్ల భారత దేశానికి లాభమేననీ ఆశలున్నవి.

బ్రిటిషు రాజ్యతంత్రజ్ఞులు దొరతనంలో ఉన్నా లేకున్నా ఈ అపోహను పోగొట్టాలి.

భారతదేశం ఘనతనుబట్టి బ్రిటన్‌తోను డొమినియన్లతోను సాటుగా ఉండవలెననే సంకల్పంలో బ్రిటిషు ప్రజలు ఒక్కటిగా ఉన్నారు. ఈ విషయమైన బ్రిటిషు విధానం వైదేశిక నీతిలో చేర్చదగి ఉన్నది స్వదేశంలోని పార్టీ భేదాలతో దీనికి పొత్తులేదు.

శాసించేరోజులు పోయినవి

అగ్నేయాసియా స్థిమితంగా ఉంటేనే లోకశాంతి. వెంటనే సాంగత్యంచాలా వున్నది. అంతే చివరకు బ్రిటన్ భారత దేశాల సార్థకమైన సంయోగం అవసరం. ఆకుపానాలవల్లనేమి, అంగబలంవల్లనేమి, అర్థబలంవల్లనేమి ఆగ్నేయాసియా స్థయిర్యానికి భారతక్షేమం ప్రధానమౌతున్నది. ఈ పదర్థాన్నిటినీ బ్రిటన్ శాసించి వినియోగించుకోగల రోజులు పోయినవి.

జతపడవలెను

బ్రిటన్ భారతాలు ఉభయదేశాలవద్ద అయిన యోగక్షేమాలను పురస్కరించుకొని స్వచ్ఛందంగా జతపడి మెలగవలసినదే ఆశ ఒకటి లేకపోలేదు. అలాంటి సాంగత్యంవల్ల ఈ ప్రాచీన అనుబంధానికి కొత్తగా ప్రాణం వచ్చినట్లౌతుంది తూర్పు పడమర రెండిటికీ మేలైన సౌమనస్యం, గ్రహింపు శక్తులతో గలవు. ఈసాంగత్య ప్రాప్తి కోసమని ప్రభుత్వపు పార్టీ కట్టుబాట్లతో ప్రసక్తి లేకుండా బ్రిటన్ జాతీయాభిప్రాయం సంసిద్ధం చేయవలసిన అవసరమున్నది.

భారతీయుల ఆశంస

లార్డు వేవెల్ ఆకళింపు సాధారణ భారతీయులకు విశ్వాసయోగ్యం అవుతున్నది. రాజ్యాంగంలోను, అధికంగాను ఆయన ధైర్యంచేసి ముందుకుపోతున్నాడని వారికి తెలుసును. బ్రిటిషు ప్రజల ఆదర్శంవల్ల ఆయన చేసే శిఫారసులకు అపూర్వమైన అండ ఏర్పడుతుందని వారి నమ్మకము. మతభేదాలను తమ నాయకులు సర్దుకోలేక పోయినారే అని వారు నిస్పృహచెంది ఉన్నారు. స్వపరిపాలన అంతరాయంగా రాజకీయాలు స్తబ్ధమైపోతున్నవి.

బ్రిటన్ కలగజేసుకొని యీ స్తబ్ధతను పోగొట్టగలిగితే సంతోషిస్తారు.

రోషం కలుగుతుంది

అయితే ఇలాగే కలకాలమూ ఉండబోదు. ఆపత్తువల్ల రాజకీయాలకు చుట్టుకున్న నిర్బంధాలు తొలగటంతోనే ప్రజలు నానాటికీ క్రుద్ధులౌతారు, ఆ ఆపత్తు ఇప్పుడు లేదు.

మిత్రమండలి యుద్ధకృషికి భారతదేశం సాయం చేయటంవల్లనేమి, భారత సైన్యం గొప్ప విజయాలు సాధించినందువల్లనేమి తమ దేశానికి సమాన ప్రతిపత్తి కల్గించక పోవడానికి ఇక యేమీ ఆస్కారంలేదని ఆ దేశభక్తులు సగర్వంగా భావిస్తున్నారు. దానికితగ్గ సంతృప్తి కలక్కపోతే రోషంగా మారుతుంది. బ్రిటిషు అమెరికన్ సేనలతో సమానంగా గెలుచుకుంటూ వచ్చిన భారతీయ సిపాయిలు స్వదేశంలో రాజకీయంగా లోబడి ఉండటం సహించరు.

ఇప్పుడే, ఇక్కడనే

కనక ఇపుడు ఇక్కడ లార్డు వేవెల్ ఉండగానే బ్రిటిషు-భారత సఖ్యానికి అవకాశమున్నది. క్రియలో నెరవేర్చక పోతే ఇది జారిపోతుంది. రాజకీయ స్వాతంత్ర్యం ఇప్పటి రాజ్యాంగం మూలకంగా మిక్కిలిగా లభించేలాగున భారత రాజ్యాంగ శాసనం మార్చడానికి నిశ్చయించుకోవాలి.

నెరవేర్చాలి

పార్టీల ప్రమేయంలేకుండా బ్రిటిషు ప్రజలు స్వతహాగా ఉభయుల క్షేమమూ గ్రహించుకొని భారతదేశంతో సఖ్యమైన పరిష్కారం వాంఛిస్తున్నారు. అలాగే దేశనాయకులున్నూ పార్టీ ప్రమేయం లేకుండా ఇప్పటి గొప్ప అవకాశం తప్పిపోకుండా ఇంతలోనే యీ ప్రజాభీష్టాన్ని నెరవేర్చవలసి ఉన్నది.

చర్చిల్ తంత్రగొట్టుతనం

తాత్కాలిక ప్రభుత్వానికి కొత్తప్రస్తావము

ఎన్నికల్లో నెగ్గితే క్రిప్సుసూచనకు 'పట్టీ'

లండన్ మే 26: జాల్‌దారువాలా ఇలా వ్రాస్తున్నారు:

చర్చిల్ ప్రధాని భారతరాజకీయ పరిష్కారం తలపెట్టి కొత్త ప్రతిపాదన ఒకటి లార్డ్ వేవెల్ మూలకంగా భారతదేశానికి తెలుపుతారని ఇవ్వాళ తెలియవస్తున్నది. అయితే యీ కొత్తప్రస్తావన ఏకాపతా మొదట్లో చిన్నదానివలెనే ఉంటుందంటి, హిందూ ముస్లిముల సహకారాన్ని పురస్కరించుకొని కేంద్రమంత్రివర్గంలో కాంగ్రెసుకు, ముస్లింలీగుకు సరిసమానపు సభ్యత్వం ఉండేలాగున తాత్కాలిక ప్రభుత్వం ఏర్పరచవలెననే ఆద్య సూచనే ఇపుడు కొత్త రూపం దాల్చింది. ఈ తాత్కాలిక ప్రభుత్వం జపాన్ యుద్ధ పర్యంతం ఉంటుంది.

చర్చిల్ ఎన్నికలలో నెగ్గితేనే ఇప్పటికీ నిలిచియున్న క్రిప్సు ప్రతిపాదనే పునశ్చరణ చేస్తారుగాని మరేమీ కొత్తది ప్రస్తావించరు. 15-సంవత్సరాల ప్రతిపాదన నిర్వర్తించే భారం కొంత కొనసాగితే కొంత ... సహించవలసిన భారత సార్వభౌమికులు జాతీయ ప్రభుత్వం ఏర్పాటుకాలేదని చెప్పవలసివచ్చి విస్పష్టంగా చెప్పుతున్నారు. ఈ విషయంలో ఒకడు ఘనశ్యాందాస్ బిర్లాగారు ఎమెరీతోను లార్డ్ వేవెల్‌తోను ఈ నాలుగైదువారాల్లో సంప్రదించాను. మేము ఇవ్వదలచింది ఇది. ఇష్టమైతే తీసుకోండి, లేకుంటే, మాను కోండి అనే ప్రతిపాదనను త్రోసిపుచ్చి తప్పదనే బిర్లాగారు వార్తలకు తెలిపినారట.

బాధ్యతాయుతమైన ప్రభుత్వమును ఏర్పాటుచేసే సదుపాయం లేకుండా పండిట్ నెహ్రూగారు ఇతరులనూ విడిచి నప్పటికీ మళ్లీ ఆరునెలలు తిరక్కముందే జెయిలులలో బందీకాతారనికూడా బిర్లాగారు తెలిపారట. బ్రిటిషు ప్రభుత్వపు కొత్త ప్రస్తావన ఫైసలాయతే ప్రకటనతో కూడా కొంటూ ఇదిగో ఇది తెలుచున్నాను, మీరేమంటారు? అనే ధోరణిలో చేయవలసి ఉంటుందనీ మరేలా ప్రవర్తించినప్పటికీ తప్పిదమౌననీ బిర్లాగారి అభిప్రాయము. స్టువర్ట్ గెల్డర్ ఆయనతో సంభాషించి న్యూస్ క్రానికల్‌లో ఇలా ఉల్లేఖించినారు.

భారతదేశంలో బ్రిటిషు పాలనంటే అక్కసులేముగాని రాజకీయంగా మాత్రం రోషావేశం మిక్కటంగా ఉందని బిర్లాగారన్నారు. స్వరాజ్యం లభించి సఖ్యత కుదరగానే యీయనంతా పోగలదన్నారు.

(అ. ప్రె.)

ఫ్రిస్కోసభలో ప్రతిష్టంభన

'వీటో' అధికారంగురించి రష్యా పేచీ

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 27: "వీటో" అధికార విషయమై జరుగుతున్న చర్చలలో సోవియట్ ప్రతినిధి చేసిన కొత్త ప్రతిపాదన ఫలితంగా, అగ్రరాజ్య ప్రతినిధుల సమావేశంలో మరొక ప్రతిష్టంభన ఏర్పడింది. సోవియట్ ప్రతినిధి చేసిన ప్రతిపాదన బ్రిటిష్, అమెరికన్, చైనా, ఫ్రెంచివారి ధోరణికి విరుద్ధంగా వున్నదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి స్టాన్లీ బర్చ్ తెలియజేస్తున్నాడు.

ఇప్పటివరకూ అగ్రరాజ్య ప్రతినిధులు "వీటో" అధికారాన్ని కొంత వరకైనా తగ్గించడం అవసరమనే విషయాన్ని గురించి చర్చిస్తూవచ్చారు. ప్రపంచశాంతి వ్యవస్థ అనుసరించే వ్యవహార క్రమానికి సంబంధించినంతవరకు ఈ "వీటో" అధికారం వర్తించదనే ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.

ఇప్పుడు రష్యన్ ప్రతినిధి చేసిన ప్రతిపాదన ఇందుకు భిన్నంగా పరిణమించింది. వ్యవహార క్రమానికి సంబంధించిన అంశాలకు, దానితో సంబంధం లేని ఇతర అంశాలకూ కూడా "వీటో" సూత్రం వర్తించాలని రష్యన్ ప్రతినిధి సూచించాడు.

ఇప్పటివరకూ ప్రతినిధులు చర్చిస్తున్న అంశాలన్నిటినీ, ఈ ప్రతిపాదన ఒక్కసారిగా పక్కకు త్రోసివేసింది.

ఐదు అగ్రరాజ్యాల ప్రతినిధుల సమావేశంలో రష్యా ప్రతినిధి కొత్తఅంశాన్ని లేవదీశాడు. ఐదుగురు ప్రతినిధులు మళ్లీ ఈ రాత్రి సమావేశమై ఈ స్పర్థను తొలగింపజేయడానికి ప్రయత్నం చేస్తారు.

24 గంటల గడువు వున్నది కాబట్టి ఈసారిజరిగే రెండవ సమావేశంలో ఐదుగురు ప్రతినిధులమధ్య ఏకీభావం కుదరవచ్చు. ఏ పక్షంవారి లొంగుబాటువల్ల ఏకీభావం లభ్యమవుతుందో స్పష్టంగా చెప్పడానికి వీల్లేకపోతున్నది. ఇప్పటి వరకువచ్చిన భేదాభిప్రాయాలలో రష్యా తన ప్రతిపాదనలను స్వల్ప మార్పులతో చేయడంద్వారా బ్రిటను, అమెరికాలు ఒప్పుకోవడం జరిగింది. ప్రపంచ భావి శాంతికి ఐదు అగ్రరాజ్యాల ఏకీభావం అవసరమనే సూత్రాన్ని ప్రాతిపదికగా పెట్టుకొని సామరస్య భావాన్ని సాధిస్తువచ్చారు.

మొత్తంమీద ఈ "వీటో", సమస్య జటిలసమస్యగానే పరిణమించింది. రష్యా ప్రతినిధి ఇప్పుడుచేసిన ఈ ప్రతిపాదనపట్ల చిన్న రాజ్యాలలో సైతం తీవ్రమైనప్రాతికూల్యం ఏర్పడటం నిస్సందేహం.

ఏదో ప్రత్యేకఅంశాన్ని మిగతా ప్రధాన రాజ్యాలన్నీ "వ్యవహార క్రమానికి" సంబంధించిన అంశమని నిర్ణయించిన పిదప ఒక అగ్రరాజ్యంలేచి ఆనిర్ణయాన్ని రద్దుచేయడానికీ, ప్రపంచ శాంతి సంస్థలో ఆ అంశాన్నిగురించి సర్వసభ్య చర్చ సాగించడానికి పూనుకుంటే చిన్న, మధ్యరాజ్యాల ఆశలన్నీ అడుగంటిపోయినట్లే. ఈ అంశం విషయంలో ఈ రాజ్యాలన్నీ తీవ్ర ప్రతిఘటన సాగించకతప్పదు.

అగ్రరాజ్య ప్రతినిధుల వర్గాలవారు తమ "వీటో" విధాన సూచనలకు చాలామంది ఏకీభవిస్తారని విశ్వసిస్తువచ్చారు.

ఇప్పుడు ఏర్పడిన ఈ కొత్త చిక్కు ఏమంత పెద్దదికాదని, దీన్ని ప్రతిష్టంభనగా పరిగణించ నక్కరలేదనీ విజ్ఞుల అభిప్రాయం.

సంగ్రామంలో భారతదేశం దెబ్బతిన్నది

న్యూయార్కు టైమ్సు వ్యాఖ్య

న్యూయార్కు, మే 27: ఇండియా విషయమై అమెరికాకుగల అసక్తినూర్చి న్యూయార్కు టైమ్సు యీదినం ప్రధాన వ్యాసంలో యిట్లా వ్రాసింది. భారత దేశం యుద్ధరంగాలకు కడుదూరంగానే వుంటేనప్పటికిని సంగ్రామము వల్లాన చాలా దెబ్బతిన్నది. యుద్ధంవల్ల కలిగిన క్షామానికి 10 లక్షల జనానికి పైగా 1943-44లో ఆహుతి అయినారు. అంతకు మూడు రెట్లు బహుశా క్షుధార్తులు సరిమూడేండ్లలో అసువులు బాసిరి. అనేకులు రోగపీడితులైనారు. అమెరికన్ మిత్రులసేవా సంఘం నిరుపబాధితులకు సహాయ్యమొసగెను. ఈ సంవత్సరమున కూడా అమెరికావారి సహాయ్యం యివ్వబడుచునే వున్నది. మరింతగా నంటే భారతదేశం కష్టాలవిషయమై అమెరికనులకెట్టి ప్రసక్తి అక్కరలేదని అనుకోరాదు. అమెరికావారి జ్ఞానమునకు ఇండియా గొప్ప మార్కెట్టు గనక యుద్ధానంతరము భారతదేశమునకు సహాయ్యపడవలసిన అగత్యంకలదు.

వేవెల్ న్యూఢిల్లీకి ఈరోజే చేరవచ్చు

కార్యవర్గ సమావేశం న్యూఢిల్లీలో జరిగే సూచన

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, మే 26: (ఆలస్యంగా చేరింది) వైస్రాయి వేవెల్‌ప్రభువు మే 28వ తేదీన గాని, ఆ తేదీలోపుగా గాని ఇక్కడికి తిరిగి వస్తున్నాడని తెలుస్తున్నది. వైస్రాయి కార్యవర్గ సమావేశం మే 28వ తేదీ తర్వాత న్యూఢిల్లీలో జరుగుతుందని వెలువడిన ప్రకటననుబట్టి వేవెల్ ఆగమనదినాన్ని ఊహించడానికి వీలవుతున్నది. తాత్కాలిక వైస్రాయి కోల్విల్లీ గత ఆదివారంనాడు సిమ్లాకు ప్రయాణమై వెళ్లాడు. అతనితోపాటు కార్యవర్గసభ్యులు కూడా అక్కడికి వెళ్లారు. కార్యవర్గసమావేశాలను సిమ్లాలోనే జరుపవచ్చునని కోల్విల్లీ ఉద్దేశించాడు. కార్యవర్గసమావేశం న్యూఢిల్లీలోనే జరుగుతుందని ఇప్పుడు ప్రకటిస్తున్నారు. కాబట్టి, వేవెల్‌ప్రభువు ఇప్పటికే ప్రయాణమై వస్తున్నాడనడానికి ఇదే స్పష్టమైన నిదర్శనం. ఈ సోమవారంనాటికి ఆయన న్యూఢిల్లీ చేరవచ్చు.

ఇది శవవాహక ప్రభుత్వమే!

చర్చిల్ మంత్రివర్గంపై ప్రజాభిప్రాయాలు: కేవలం "బి.బి.సి" ప్రభుత్వమేనని వ్యాఖ్యానం

(యునైటెడ్ ప్రెస్)

లండన్, మే 27: చర్చిల్ ఆధ్వర్యంకింద ఏర్పడిన కొత్తప్రభుత్వాన్ని ప్రపంచంలో ప్రజాహితపత్రికలు ఏవీ ఏమాత్రం హర్షించడంలేదు. అమెరికనులు దీన్ని "బి. బి. సి." ప్రభుత్వమని ఒక పేరుపు పెట్టినారు. దీనిలోని భావం "బ్రిటిషు బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్" ప్రభుత్వమని కాదు. బీవర్‌బ్రూక్, బ్రాకెన్, చర్చిల్ ప్రభుత్వమని దీని తాత్పర్యం. (ఈ ముగ్గురూ కొత్తప్రభుత్వంలో ప్రముఖులు. ఇంగ్లీషులో వీరిపేర్ల మొదటి అక్షరాలు కలిపినప్పటికీ బి. బి. సి. అవుతుంది.)

లండనులో బస్సు కండక్టర్‌గా పనిచేస్తున్న ఒక మహిళ ప్రభుత్వాన్ని గురించి ఇండియా యునైటెడ్ ప్రెస్ విలేఖరితో విమర్శిస్తు ఇలా అన్నది: "బ్రిటిషు ధనికవాదాన్ని భద్రంగా కాపాడాలనీ, ధనికవాదుల స్వార్థ ప్రయోజనాలను సంరక్షించాలని చర్చిల్ కోరుతున్నాడు. పాతపరిపాలనా విధానాన్నే ఇప్పటికీ అవలంబించడం ప్రజాస్వామ్యానికీ, ప్రజాభ్యుదయానికీ సమాధి కట్టడమే అనిపించుకుంటుంది. అంచేత ఇది "శవవాహక" ప్రభుత్వంగాని, ప్రజాక్షేమ "నిర్వాహక" ప్రభుత్వం కాజాలదు."

రేపుమంగళవారంనాడు కామన్సు సభలో అతి ప్రధానమైన సంఘటనలు జరగబోతున్నవి. కార్మిక నాయకులు ప్రతిపక్షస్థానాలను ఆక్రమించి, చర్చిల్ పైప్రతిసవాళ్లు విసురుతారు.

మూడేళ్లలో నాజీలు బలపంతులు కావచ్చు

లండన్, మే 27: జర్మనీలో నాజీల అధికార ప్రాబల్యము పోయింది. వారిది వరలో అనేక ఉద్యోగాలు, అనేక పదవులు జర్మనీలో వహించారు. ఇప్పుడా పదవులన్నింటికి ఎవరిని నియమించాలి? అనే సమస్య ఒకటి ఏర్పడింది. అని అబ్జర్వరు పత్రికలో మ్యూనిక్ నగర విలేఖరి జర్మనీనుంచి వ్రాస్తున్నాడు. ఉద్యోగపదవులకన్నింటికి వారే తిరిగి సంజోపకంపములుగా ప్రత్యక్షంకావచ్చు. మొత్తంమీద నాజీలు తలయెత్తుకొని తిరుగగలిగే స్థితిలో ఉన్నారు.

ఏమైనప్పటికీ రెండు మూడేళ్లలో నాజీలు తిరిగి పదవుల నన్నింటిని వహించి అధికార ప్రాబల్యం నిలాయించవచ్చు మరియు ప్రజాస్వామ్య ప్రభుత్వతత్వాభిమానం చూపించినవారిమీద పగసాధింపవచ్చుననియు నాజీపక్ష ప్రతికూలురను జర్మనులు భయపడుచున్నారు.

జర్మనీలో ఇంకా గొరిల్లాయుద్ధం

మాస్కో, మే 27: జర్మను గొరిల్లా యోధులు ఇంకా అక్కడక్కడ అడవులలో దాగియున్నారు. రష్యను సోల్జర్లతో నిరంతర అరకంటకపు యుద్ధం చేశారు. ఈ పోరాటంలో 37 మంది జర్మనులు హతులైనారు. 28 మంది పట్టుబడ్డారు. ఈ విధంగా అక్కడక్కడ దాగియున్న యీ జర్మను గొరిల్లాయోధులు మాయవేషాలతో రష్యను సోల్జరులవలె దుస్తులు ధరించి గ్రామాలలోనికివెళ్లి తమకు కావలసిన ఆహారపదార్థాలు తెచ్చుకొంటున్నారు.

WANTED

WANTED A HIGHER GRADE Y. M. C. A. Trained Physical Training Instructor from 1-7-45 to 30-6-46 on Rs. 30 plus special Allowance Rs. 10 and D. A. at half the Govt. rate p. m. Applications to reach The Secretary. Taylor High School, Narsapur (W. G. Dt) on or before 15-6-45.

నోటీసు

ఆంధ్రా సిమెంట్స్, లిమిటెడ్.

షేరుహోల్డర్లకు ఆదేశం

...

కె. రామబ్రహ్మం,
మానేజింగు కమిటీ అధ్యక్షుడు,
ఆంధ్రా సిమెంట్సు లిమిటెడ్, విజాగపట్నం.

ప్రకటన

తూర్పుగోదావరిజిల్లా పెద్దాపురం తాలూకా జగ్గంపేట ఎస్టేటులోని ... గ్రామముల తాలూకా ... 3 సంవత్సరములకు ... 15-6-1945 తేదీ మధ్యాహ్నం గం 3 లకు ... ఎస్టేటు ఆఫీసులో వేలం వేయబడును. గనుక పాడదలచుకొనినవారు రు. 1000/-లు (వేయి రూపాయిలు) ధరావతు సహితం హాజరు కావలయును.

జగ్గంపేట ఎస్టేటు ఆఫీసు, మకాం - రాట్రావులపల్లి. 25-5-45. — దివాన్.

టెండరు నోటీసు

[illegible]

నోటీసు

1920 టవున్ ప్లానింగ్ ఆక్టుక్రింద ...

[illegible]

నోటిఫికేషన్

[illegible]

"గనో క్విల్"

[illegible]

గంటలపంచాంగం

పార్థివ సం॥ వైశాఖ శు॥ ద్వితీయ 1945 సం॥ మే 29 మంగళవారం
మం॥ 8-17 ... సా 6-28 వర్జ్యం సా 1-46 మొ 6-27 ...
బ॥ తృతీయ మే 30 బుధవారం
... సా 7-17 వర్జ్యం ... మొ 5-1 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ వైశాఖ బ॥ ద్వితీయ మంగళవారము

యుద్ధానంతరం యూరప్

యూరప్‌లో యుద్ధముగిసింది. యుద్ధజ్వాలలుమాత్రం పూర్తిగా ఆరినట్లు తోచదు. యుద్ధానికి కారణమైన సమస్యలూ, పరిష్కారములేదు. ...

... దానికి ఏమీ విలువలేదు. యూరప్‌లో స్థిరశాంతి సాధ్యం కావాలంటే బ్రిటన్ రష్యాలు తమ ఒడంబడికల స్ఫూర్తిని గుర్తించి ప్రవర్తించాలని ఈడెన్ మంత్రి రష్యాను హెచ్చరించినాడు. కాని యూరప్‌లో బ్రిటన్, అమెరికా, రష్యా, ఫ్రాన్స్‌లు అనుసరించుతూ వున్న విధానాలవల్ల శాంతి ఎన్నటికీ సాధ్యం కాదని స్పష్టమౌతున్నది. జర్మనీ భూభాగ పంపకం విషయంలోనూ, అగ్రరాజ్యాలకూ, చిన్న రాజ్యాలకూ ఘర్షణ సర్పడవచ్చును కూడా.

జర్మనీ ప్రజలయెడల అనుసరింప తగు వైఖరిని వివరించుతూ మే మిదివరలో సూచించినట్లు ... యుల మనఃప్రవృత్తిమారి, నూతన పరివర్తనమున కనుగుణంగా తమ విధానములను మార్చుకోకల్గినగాని శాంతి లభ్యంకాదు. యుద్ధకాలంలో యూరప్ ఎలావుందో యుద్ధానంతరం కూడా అలాగే వుండబోతున్న దనడానికి ఆధారములు రోజు రోజు కూ ఎక్కువవుతూ ఉన్నవి. ...

దారిద్ర్యమే భారతదేశ దురవస్థకు కారణం

లండన్‌లో డాంగే ప్రసంగం

[illegible]

"కార్మిక విధానానికి భారతసమస్య గీటురాయి"

[illegible]

నాన్కింగ్ చైనా వారివశం

టోకియో విపరీతంగా విధ్వంసమైపోయింది

చుంకింగ్, మే 27: చైనావారు నాన్నింగ్‌ను మళ్ళీ ఆక్రమించుకొన్నారు. ఈ పట్నం చైనానూ ఇండోచైనానూ కలిపే మార్గంమీదవున్న క్వాంగ్సీ ... పైన ఉన్నది. రైలు, రోడ్డు, కాలవ రవాణాలకూ ఇది ... ఈ నగరం జనాభా 60 వేలు. నగరం బయట విదేశీయ వ్యాపారస్థులు నివసిస్తూంటారు.

బర్మాలో జపానీయుల స్థితిగతులు

కాండీ, మే 27: ఇప్పుడు జపాన్‌వారు బర్మాలో రంగూన్‌నుంచి మాండలే కు గల ప్రధాన రస్తాకూ, రైలుమార్గానికీ పడమటను రెండు చోట్ల సేనలను సమీకరించుకొని ఉన్నారు. పెగూకు ఉత్తరాన గల ప్రాంతంలో ఉన్న జపాన్ సేన రవాణా మార్గాన్ని దాట సాహసించడంలేదు. ...

టోకియో బాగుపడే ఆశలేకుండా ధ్వంసమైంది

[illegible]

"బ్రిటిష్ ప్రజాస్వామ్యవాదుల ప్రచారసామర్థ్యం కనబడాలి"

"జెయిలీవర్కర్" వ్యాసం

[illegible]

సంపూర్ణ స్వాతంత్ర్యం

కన్సర్వేటివ్ సభ్యునితో గాంధిజీ భాషణ

"అధినివేశ ప్రతిపత్తి అసంతృప్తికరం"

(స్వకీయ విలేఖరి)

మహాబలేశ్వరం, మే 27: ... గత 5 సం॥ నుండియు సైన్యంలో పనిచేస్తున్నారు. ఆయన 1942 సం॥ జూను మాసంలో ఇంగ్లాండు నుంచి బయలుదేరి ఇండియా, బర్మా యుద్ధరంగానికి వచ్చారు. ఇంగ్లండులో పార్లమెంటు ఎన్నికలు జూలైలో జరుగనున్నవి. అప్పుడు వీరు కన్సర్వేటివుపార్టీ తరఫున ... నియోజకవర్గమునకు అభ్యర్థిగా నిలువబడుచున్నారు. అందుకొరకై వీరు ఇప్పుడు ఇండియానుంచి యింగ్లాండుకు పోవుచున్నారు. వీరికి భారతదేశ వ్యవహారములను గూర్చి ఏమీ తెలియదు కాని, వీరికి తెలిసికోవలెనని కుతూహలంమాత్రం ఎక్కువగా ఉంది. వీరు గాంధిమహాత్మునకు కొన్ని ప్రశ్నలవ్రాసి పంపించారు. ...

కొరింథియా రాష్ట్రప్రజలకు కొత్తరకం 'గెస్టాపో' బాధలు

మార్షల్ టిటో ఘాటైన ప్రసంగం

లండన్, మే 28: యుగోస్లావ్ నాయకుడు మార్షల్ టిటో చేసిన ఘాటైన ప్రసంగంవల్ల ట్రీస్టీ సమస్యలో ... పరిణామం ఏర్పడింది. ఆస్ట్రియాకు చెందిన కొరింథియా రాష్ట్రాన్ని ముందు యుగోస్లావ్ సేనలు ఆక్రమించగా, గతవారం బ్రిటిష్ అష్టమ సైన్యదళాలు తిరిగి ఆక్రమించినవి. అట్లాంటిక్ ప్రణాళికలోని సూత్రాల ననుసరించి కొరింథియా రాష్ట్రాన్ని ఆన్యాక్రమణనుంచి విడిపించవలసిందని మార్షల్ టిటో తన ప్రసంగంలో తెలియజేశాడు.

...

సిరియాలో విషమస్థితి

అరబ్ సమాఖ్య సమావేశం జరిగేలోగానే ఘర్షణ జరుగవచ్చు

లండన్, మే 27: సిరియా లెబనాన్లలో పరిస్థితి అంతకంతకు విషమిస్తున్నదని అరబ్ సమాఖ్యప్రధానకార్యదర్శి అజ్జాంబే కైరోలో ఇవ్వాళ ప్రకటించాడు.

...

అలెప్పో ఘర్షణ

[illegible]

ఫ్రెంచి సేనాని ఉత్తరువు

[illegible]

సిరియన్ల సన్నాహాలు

[illegible]

బ్రిటిష్‌వారి ప్రకటన

[illegible]

ఫ్రెంచివారి ప్రకటన

[illegible]

అక్టోబర్లో శాసనసభలు రద్దవుతవా?

కేంద్ర రాష్ట్ర సభలకు ఒకేసారి ఎన్నికలు?

[illegible]

... విడుదల

[illegible]

ఘర్షణ త్వరలోనే జరుగవచ్చు

[illegible]

యుద్ధానంతర ప్రణాళికలు

136½ కోట్ల వ్యయం

చెన్నపురి, మే 26 : మదరాసు ప్రభుత్వంవారు పంచవర్ష ప్రణాళిక నొకదానిని తయారుచేశారు. ఈ ఐదేళ్ల తర్వాత కూడా ప్రణాళికలు వ్యాప్తిచెందుతూ రూపుచెందుతూ ఉంటాయి. ఈ ప్రణాళికల నిమిత్తం భారత ప్రభుత్వమువారు రూ. 50 కోట్లు ఇవ్వదలచుకుంటున్నారు. రెవెన్యూ రిజర్వు ఫండు 25 కోట్లు, రెవెన్యూ మిగుల్లు 15 కోట్లు, లాభసాటి కార్యాలకు ఋణాలు 15 కోట్లు, నిత్య వ్యవహార ఋణాలకు రూ 30 కోట్లూ, మామూలు నిల్వలు రూ 7½ కోట్లుమొత్తం రూ 142½ కోట్లు లభిస్తాయి. ఆరు కోట్లు హెచ్చు తగ్గులకు అట్టేపెట్టి ఉంచి మిగతా డబ్బుకు ప్రణాళికలు తయారుచేశారు.

పోలవరం ప్రాజెక్టు

రూ 50 కోట్ల ఖర్చు అంచనా

చెన్నపురి, మే 26: పోలవరం రిజర్వాయరు ప్రాజెక్టు నిర్మాణానికి మొదటి ఘట్టంలో రూ 6 కోట్లు ప్రభుత్వంవారు ఏర్పాటుచేశారు. దీనికి మొత్తం రూ 50 కోట్లు ఖర్చు అవుతుందనీ పూర్తి అవటానికి 15 ఏళ్లు పడుతుందనీ అంచనా వేశారు. ఇది పూర్తి అయినప్పుడు భారతదేశంలో బ్రహ్మాండమైన ప్రాజెక్టులలో ఒకటి అవుతుంది. ప్రఖ్యాత అమెరికన్ ఇంజనీరు ఇది కట్టటం సాధ్యమేనని అన్నాడు. మంచి రెవెన్యూ వస్తుందనికూడా ప్రభుత్వంవారు నమ్ముతున్నారు.

వాల్తేరుకు శానిటోరియం

చెన్నపురి, మే 16: ప్రస్తుతము తాంబరం శానిటోరియం, కోయంబత్తూరు జిల్లాలోని పెరుందురై శానిటోరియము క్షయ రోగులకు చాలటంలేదని మరి మూడు శానిటోరియములను ప్రభుత్వమువారు తలపెట్టారు. ఆంధ్రజిల్లాలకు వాల్తేరులో కడతారు. ప్రస్తుతం ఉన్నచోట్ల 100 అదనపు బెడ్లు ఏర్పాటు చేస్తారు.

పదేళ్లలో ప్రతి ఊరికీ ఒక మంచినీటి బావి

చెన్నపురి, మే 20 : పదేళ్లలో ప్రతి ఊరికీ ఒక మంచినీటిబావి తవ్వించగలమనీ, దానితో రోగాలు తగ్గవచ్చునని ప్రభుత్వంవారు తెలుపుతున్నారు. 1938 లో తలపెట్టిన ఈ ఉద్యమం యుద్ధాటంకంవల్ల ఆగిపోయినదట. మొదటి 5 ఏళ్ళలో రూ 2½ కోట్లూ, ఖర్చుచేస్తారు.

82 పురపాలక సంఘాల్లోనూ, 167 చిన్న పట్నాల్లోనూ స్వచ్ఛమైన నీరు దొరకటానికి డ్రయినేజి ఏర్పాటు చెయ్యటానికి 20 ఏళ్ళ ప్రణాళిక నొకదాన్ని ప్రభుత్వం ఏర్పాటుచేశారు. దాని ప్రకారం మొదటి 5 ఏళ్ళలో 3 కోట్ల 75 లక్షలు ఖర్చు అవుతుంది. 60 నీటి వసతి స్కీములూ, 21 డ్రెయినేజి స్కీములూ తెస్తాయట.

తిరిగివచ్చే సైనికులు

చెన్నపురి, మే 26 : యుద్ధానంతరం యుద్ధరంగాలనుంచి తిరిగివచ్చే సైనికులు చెన్నరాష్ట్రంలో 550,000 మంది ఉంటారని ప్రభుత్వంవారు ప్రకటిస్తున్నారు.

ముస్లిం వేసంగి పాఠశాల

నెల్లూరు, మే 20 : నేషనల్ ముస్లిం లీగు వేసంగి పాఠశాలచందోలులో జనాబ్ ఎం. ఏ. సలాంగారి ఆచార్యత్వాన ప్రారంభమైనది. జనాబ్ అబ్దుల్ రహిమాన్ గారు జండా ఎగరవేశారు. సయ్యద్ మహబూబుగారు ప్రారంభంచేశారు. వివిధ జిల్లాలనుంచి 25మంది విద్యార్థులువచ్చారు.

కీ. శే. చి. వెంకటప్పారెడ్డిగారు

ప్రగడవరం వాస్తవ్యులు, సుప్రసిద్ధ కాంగ్రెసు వాదులు, శ్రీ చిలుకూరి వెంకటప్పారెడ్డిగారు ఈ 19 న దివంగతులయినారు. వీరు వ్యష్టి సత్యాగ్రహంలో బళ్లారి జయిల్లో నిర్బంధింపబడి హృద్రోగము పాలయిరి. ఆనాటి నుండివిస్తూ దాని వల్లనే వీరు చనిపోయారని ప్రగడవరం నుంచి సి. హెచ్. వి. గోపాలరావుగారు వ్రాస్తున్నారు.

కీ. శే. బడిరంగమ్మగారు

ఒంగోలు, మే 22: శ్రీ బడిరంగమ్మగారు 17 వ తేదీ సుండెజబ్బువల్ల మరణించినారు. ఈమె భర్త మునిసిపల్ హెల్తు ఆఫీసరు పట్టాభిరామిరెడ్డిగారు. ఈమెసోదరి కిడ్డి డి. యం. ఓ. యం. శేషాగిరిరెడ్డిగారు.

దుర్మరణాలు

నూజివీడు, మే 23 : మిర్జాపురం చెరువులో ఈనాడు అయిదారుగురు బంట్ల మనుష్యులు ఈతకని మాకే ఊబిలో దిగబడిపోయారు. ముగ్గురు మరణించారు. ఇద్దరు కొనఊపిరితో బయటపడ్డారు.

కీ. శే. అ. రామరాజుగారు

భీమవరం, మే 24 : హిందీ ప్రేమి మండలి కార్యదర్శి, అల్లూరి రామరాజుగారు నిన్న స్వర్గస్థు లయినారు. వీరు ఈ ప్రాంతాల్లో హిందీ వ్యాప్తికి చాలా కృషి సల్పినవారు. వయస్సు 36.

చేనేత అద్దకం

వృత్తి ఆగిపోయింది

శ్రీకాళ, మే 22: చేనేతఅద్దకం పనిలో [illegible] గ్రామీణులు అద్దకం [illegible] నాలుగు స్థానిక [illegible] కంట్రోలు ఆఫీసర్లకద్దకు రాయబారంపంపినట్లారు. ప్రభుత్వంవారు చేనేతఅద్దకం అపెందినప్పటినుంచీ వర్తకులు తానులు ఇవ్వటంలేదనీ, వృత్తి ఆగిపోయిందనీ, నూరు కాపురాలవారు పనిలేకుండా పెయ్యిమంది కార్మికులు నిరాధారంగా ఉన్నారనీ, అద్దకాన్నికూడా గృహపరిశ్రమల్లో చేర్చి దానికి రక్షణ ఇవ్వాలనీ, కార్మికుల తరఫున శ్రీ. హనుమంతరావుగారు జిల్లా అధికారులను కోరారు. వారువిని, ఈ విషయమైపై అధికార్లకు వ్రాసి తమ సహాయం చేయ ప్రయత్నిస్తామన్నారు.

రేషన్ బియ్యం వ్యాపారం

బందరు, మే 22 : కృష్ణాజిల్లా ఆహార సంఘం కలెక్టరు అధ్యక్షతన నిన్న సమావేశమైనది. రేషను ప్రాంతంలో జోకు బియ్యం వ్యాపారం అపుచేసి చిల్లర వర్తకులే కొలిచి వారాలకు సరిపోవు రేషను బియ్యాను నిల్వయుంచుకున్నట్లు కలెక్టరు రివెన్యూ బోర్డుకు వ్రాయవలెననీన్నీ, రేషన్ లెక్కలకు 8 సంవత్సరములు నిండినవారిని అంతకన్న పెద్దవారిని పరిగణన చెయ్యవలెననీన్నీ నిర్ణయించారు.

ద. విశాఖరైతు సభ

అనకాపల్లి, మే 21 : కసింకోటలో దక్షిణ విశాఖజిల్లా రైతు మహాసభ శ్రీ అనుమర్లపూడి సీతారామారావుగారి అధ్యక్షతను 5, 6 తేదీలలో జరిగినది. జె. వి. లక్ష్మీదేవిగారు సోవియట్ చిత్రప్రదర్శనాలను ప్రారంభించారు. గ్రంధి కన్నయ్యపంతులుగారు ఖద్దరు ప్రాధాన్యం తెలిపారు.

చిలువూరు శిక్షా శిబిరం

తెనాలి, మే 23: చిలువూరులోని జిల్లా కాంగ్రెసు సమితివారి నిర్మాణ శిక్షా శిబిరంలో 30 మంది తరిఫీదు అనుచున్నారు. యన్. కామేశ్వరరావు, గా. హరిసర్వోత్తమరావు, యన్. జి. రంగా, మా. బాపినీడు మున్నగువారు విద్యాభ్యాసం చేయిస్తున్నారు.

కందిపప్పు

కర్నూలు, మే 25; తమవద్ద ఉన్న కందిపప్పును విక్రయించక ప్రభుత్వంవారు సరఫరాచేసే సరుకునే విక్రయించాలని స్థానిక అధికారులు కందిపప్పు వర్తకులకు. ఉత్తరువు చేసినారు.

బయట మంచి కందిపప్పు రూపాయికి 2½ పడి వంతున దొరుకుతున్నా, ప్రభుత్వం సరఫరా చేస్తున్న పప్పు 1½ పడి చొప్పునే ప్రజలకు దొరుకుతుంది. నాణ్యమైనసరుకుకూడా కాదు.

అమెరికాలో భారతీయ సంఘం

న్యూఢిల్లీ, మే 25: కిందటి సంవత్సరము నవంబరు మాసములో న్యూయార్కు ప్రాంతీయమైన పట్టణములో జరిగిన అంతర్జాతీయ వాణిజ్య సమావేశానికి ఇండియా ప్రతినిధివర్గ అధిపతిగా వెళ్లిన చునీలాల్ మెహతా హిందూదేశార్థిక విషయాల యాథార్థ్యమునుఅమెరికావారికి ఎప్పటికప్పుడు తెలియ జెప్పడానికి అమెరికాలో ఒక శాశ్వత సంస్థను ఏర్పాటు చేయవలెనని సూచించినారు.

ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్‌వారి నివేదికలో ఈ విషయముగా ఉంది.

యావత్ప్రపంచములోనూ వాణిజ్యములోనూ, పరిశ్రమలలోనూ అమెరికా అగ్రస్థానము అలంకరించుతుం దని నిశ్చయము అయిపోయింది. అందువల్ల ఆయా అభివృద్ధిని గురించి ఎప్పటికప్పుడు ఈదేశము తెలుసుకొంటూ ఉండటము అత్యంతవాంఛనీయము. అంతేకాకుండా ఈదేశములో ఆయా విషయాల అభివృద్ధిని అమెరికావారికి తెలియచేయటమూ అత్యంతమూ అవసరమే. అందువలన ఇండియన్ ఛేంబరు ఆఫ్ కామర్సు అండ్ ఇండస్ట్రీస్‌వారు శాశ్వతముగా అక్కడ ఒక సంస్థను నెలకొల్పవలెను. అంతే ఆయా విషయాలకు భారతీయ ప్రతినిధులు అమెరికాలో ఉండవలెను."

కలకత్తాలో మిలిటరీ వారి అత్యాచారం

కలకత్తా, మే 26 : నారింకె చౌకులో ఉన్న తమ పత్రికా కార్యాలయం పై లాగివచ్చిన మిలిటరీ ఉద్యోగులు కొందరు "దాడి" జరిపారని అమృతబజారు పత్రిక వ్రాస్తున్నది. ఇదే భవనంలో వున్న మరొక ఆఫీసులో కూడా తొరిగిన సైనికులు ఇది విధంగా అల్లరిచేశారట. దర్వాను "ఫ్లెమన్" నూ కొట్టి వెళ్లిపోయారట. ఈవిషయాన్ని మిలిటరీ పోలీసులకు రిపోర్టు చేశారు. మిలిటరీ పోలీసులు విచారణ సాగిస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర మోటర్ కార్మికులసభ

కనీసపుకోర్కెల వివరణ

నెల్లూరు, మే 23 : ఆంధ్ర రాష్ట్ర మోటరు కార్మికుల మహాసభ 20 తేదీని శ్రీ యస్. సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ వి. వి. గిరిగారు సభాధ్యక్షత వహించవలసినది, వారు రాజాలేక పోయిరి. వక్ఫెసాలుకు వి. వి. గిరిగారిని గౌరవాధ్యక్షులుగనూ, నెల్లూరు రాఘవయ్యగారిని కార్మిక అధ్యక్షులుగనూ, చుండి జగన్నాథంగారిని ప్రధాన కార్యదర్శిగను ఆం. రా. మోటరు లేబరు యూనియను అధికార్లుగా ఎన్నుకున్నారు.

మోటరు కార్మికుల ఇబ్బందులను మద్రాసు ప్రభుత్వంవారికి విన్నవించుటకు స. రాఘవయ్యగారిని, శ్రీ. వెంకయ్యగారిని నియోగించారు.

మోటర్ పనివారల జీతబత్తెములను ఎసెన్షల్ సర్వీస్ ఆర్డినెన్సు ప్రకారం లక్షణంగా హెచ్చించి ఏర్పాటుచేయవలెనని తీర్మానించారు.

రాష్ట్రమోటరు యూనియన్ సర్వసభ్య సమావేశం 21 న స. రాఘవయ్యగారి అధ్యక్షతన సమావేశమైనది.

సంఘనియమాలు, పనులు అధ్యక్షుడు వివరించిన తర్వాత నెల్లూరుకు సి. కరుణాకరం నాయుడు, కృష్ణాకు శ్రీ. వెంకయ్యగార్లనుకార్యవర్గసభ్యులుగా ఎన్నుకున్నారు. ఇతర జిల్లాలవారిని చేర్చుకునేఅధికారం కార్యవర్గానికి యిచ్చారు.

యూనియనును రెజిస్టర్ చేయించుటకు తీర్మానించారు.

పైకార్యనిర్వాహకులుకాక వీరిని జనరల్ బాడీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

కృష్ణా : పం. రామకృష్ణరావు, ఏ. సత్యనారాయణ, యెం. వెంకటేశ్వరరావు, అబ్దుల్ అజీజ్ అనే చోటాసాహెబు, తోట నరసయ్యగారలు.

నెల్లూరు. మహమ్మద్ అబ్దుల్ సలాం సాహెబ్, సయ్యదలీ, రా. నరసింగం, ఏ. వి. రత్నం, బి. సుబ్బసింగ్, ఏ. సుబ్రహ్మణ్యం, ఏ. వెంకటరామయ్యగారలు.

గత జనవరి 25 న నెల్లూరు జిల్లా మోటర్ లేబరు యూనియన్ సమావేశమైనప్పుడు ఈ అఖిలాంధ్రసభ జరుప నిశ్చయించారు. ఇప్పుడు జరిగిన సభలో రాష్ట్ర యూనియన్ ఏర్పాటుచేశారు.

మదరాసు రేడియో

మే 30 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30. సా॥ 6.50 యస్. నారాయణస్వామిపిళ్ల (నాగస్వరం) మ॥ 1-0 సా 5-30 వై. యస్. శ్రీనివాసమూర్తి మ॥ 2-10 వి. అర్. శ్రీపతి మ॥ 2-30 జానమ్మ డేవిడ్ మ॥ 3-0 కే. వి. కృష్ణ రా॥ 7-15రా॥ 8-15 సరోజ రమణి రా॥ 10-0 టాకీల రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 జాతీయపునర్నిర్మాణము శిశు సంరక్షణగూర్చి తెలుగుప్రసంగం సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 రా॥ 8-15 టి. యస్. సుబ్రహ్మణ్యపిళ్ళ (వీణ) సా॥ 6-0 రా॥ 8-45 కే. ఏ. రాధాకృష్ణపిళ్ల రా॥ 10-0 రష్యాసంగీత రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, మే 28 :

వేరుసెనగ : (531 పౌ॥ బా॥ 1-కి ఎక్స్ పోర్టు గిడ్డంగులు) క్రొత్తరకం మెషిన్‌పప్పు బిలాఓపెను ధర 57-0-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1-కి ఎక్స్‌రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్సుటాక్సుతో సహా) రు. 135-0-0 ఆముదపునూనె 38 పౌనుగల దబ్బా 1-కి స్టాకులేదు. కొబ్బరికాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0 : పెండోరకం కొచ్చిరకం 95-0-0. 105-0-0 : ఆముదము (మిల్ డెలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 195-0-0. చక్కెర : జావాపు 52-6-0 53-1-0.

బంగారు: వెండి : నేటి మధ్యాహ్నం 1 గంటకు వరకు 1-కి (బిల్లరరు) 51-4-0 పెట్లా బంగారు తులం 75-11-0. సీమవెండి తులము 100-కి (రెడి) 133-8-0 తులం వెండి 1-కి 1-5-6.

నూలుధరలు

మధురమిల్లు:— 20 నెం. బూడిదెరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదెరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదెరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదెరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్లు:- నెం. 20½ కండోడియా (10 పౌ) 11-10-0 40 నెం. కామధేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కొఠారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కాప్చిన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతర రకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతర రకాలు (5 పౌ) రూ. 32-8-0.

ది న్యూ ఏషియాటిక్ ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

కంపెనీ వార్షిక సర్వసభ్యసమావేశమును 24—5—45 తేదిన మేనేజింగ్ డైరెక్టరు శ్రీ యల్. యస్. [illegible] సంగ్రహము.

[illegible] కంపెనీయొక్క [illegible] సంవత్సరపు (1944) [illegible] లెక్కలు [illegible] ఈ దేశంలో 350 జీవిత భీమా కంపెనీలు పనిచేస్తున్నవి. 1943 లెక్కల మన కంపెనీ వీటిలో 16-వ స్థానమాక్రమించినది. ఈ సంవత్సరం ఇంకా 3 స్థానములు పైకి పోయాము. [illegible] మన కంపెనీ కిది ప్రతిష్ఠా కారణం.

కంపెనీయొక్క [illegible] మూలధనము రు 14,15,130 నుండి రు 20,00,000 లకు పెంచబడింది. జీవితభీమా నిధి గత వర్షము రు 21,71,831 ఉండినది. ఈ సంవత్సరము రు 31,12,026 లయినది.

అయితే మనం కేవలం వ్యాపారపు అంకెలచేతనే గాక పట్టాదార్లకు చేసిన సేవలను గమనించి కూడా మనలను విమర్శించుకోవటం ఉచితము. కలకత్తాలో ఇటీవల అంటువ్యాధులు చెలరేగినప్పుడు మన పట్టాదార్లకు [illegible] ఉచితంగా టీకాలు వేయించాము. ఈ విధంగా ప్రతి భీమా కంపెనీ తన పట్టాదార్లకు చెయ్యవలసిన ఒక విధి మనం చేశాము. ఇప్పుడు మనం [illegible] పెట్టాము. [illegible] ప్రకారం ప్రతిపట్టాదారుకు జబ్బులో [illegible] ప్రశస్తమైన వైద్యుల సహాయం ఏర్పాటుచేయబడుతుంది. ఇందువల్ల అతనికి పెద్ద ఖర్చు తగ్గుతుంది. ఈ వ్యాపారం ముందు కలకత్తాలో ఆరంభిస్తాము.

జనరల్ ఇన్సూరెన్సు శాఖమున కూడా అభివృద్ధి కలిగినది. ఈ సంవత్సరము నాకా, ప్రమాదములకా [illegible] మన వ్యాపారం విస్తరింపజేసినాము. అననుకూల పరిస్థితులనేకం ఉండినా ఈ శాఖల మొదటి సంవత్సరపు వ్యాపారం ప్రోత్సాహకరంగా మన్నది.

[illegible] దేశం [illegible] భీమా [illegible] దేశీయ కంపెనీలకు 1943 [illegible] 15.7% మాత్రమే వచ్చియున్నదని [illegible] తెల్పుచున్నాను. విదేశ బ్యాంకులు మిగత కంపెనీలనుంచి తీసికొనబడిన ఇంకా భీమా పట్టాలకు మాత్రమే [illegible] పెద్ద కారణం. [illegible] బ్యాంకులు [illegible] కంపెనీలు [illegible] ఉంచుకోవాలి. [illegible] బ్యాంకు [illegible] విరుద్ధం చేస్తుంది. అయినప్పటికీ ఈ బ్యాంకు భారతీయ భీమా వ్యాపారం విషయంలో ఇంకా కొంత సుముఖంగా ఉంటుందనీ, రిజర్వు బ్యాంకుకూడా [illegible] ఎక్కువగా [illegible] మన వ్యాపారానికి తోడ్పడుతుందనీ [illegible] కంపెనీలు కలిసి [illegible] పనిటంలో ఖర్చులు [illegible] భీమా కంపెనీలతో పోల్చి చూస్తే మన కంపెనీల ఆయవ్యయ [illegible] ఎక్కువ. ఈ ఖర్చులు తగ్గించుకుంటే పట్టాదార్లకు బోనసులు [illegible] పట్టాదార్లకు [illegible] కలుగుతుంది.

భీమా పట్టా నిజంగా [illegible] కంపెనీలు ఖర్చులు తగ్గించుకోవలసియున్నారు. [illegible] కూడా తగ్గాలి. ఇప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన రు. 1-కి 63 దమ్మిడీల రేటు కూడా చాల ఎక్కువ. ఈ రేటు కనీసం యుద్ధమునకు పూర్వపు రేటుకైనా దించటం ఇన్సూరెన్సు సంస్థల బాగుకు అత్యవసరం.

కంపెనీకి శక్తివంచనలేక సేవజేసిన, ఇంకను చేయుచున్న, ఉద్యోగులకూ ఏజంట్లకూ కంపెనీ పట్టాదార్లకూ నా అభివందనములు.

శ్రీ కాశీపట్నపు కొండయ్యగారు

[శ్రీ గోపరాజు వెంకటానందం]

మోకాలు దిగని పంచెకట్టుతో బక్కచిక్కిన శరీరంతో, పల్లెటూరిలోని ప్రాంతంలో నిరాడంబర జీవనం గడుపుతూ, మానవకోటి మన్నన పొందుతున్న మహాత్మాగాంధీగారిలో ఏ మహత్తరశక్తి — ప్రపంచమంతా ఈయన శాంతిసందేశం కొరకు ఎదురుచూడడానికి — సామ్రాజ్యవాదులు ఈయనను సంహరిస్తున్నంగా చూడడానికి — విజ్ఞానవేత్తలు ఈయనకు అవగాహనంకాని అన్నిరంగాల్లోకూడా ఈ మహా సలహాకొరకు వేచియుండడానికిన్నీ.

ఒక పాశ్చాత్యప్రముఖుడు భారతదేశాన్ని గురించి చెప్పుతూ, "భారతదేశమే గాంధీ — గాంధీయే భారతదేశం." అన్నాడు.

ప్రపంచంలోని విజ్ఞానికులలో మన భారతదేశపు విజ్ఞానికులను పరిశీలించి చూస్తే, వారిమేధస్సుకు తీసిపోయేవారు ఎవరూ లేరుగాని, అలాగు ఉన్న కొద్దిమందినీ వేళ్ళమీద లెక్కపెట్టి చెప్పవచ్చునన్నట్లుగా నున్నారు. సరియైన ప్రభుత్వ ఆదరణలేక పొట్టకోసం గాబోలు అజ్ఞాతంగా దాగియున్న మహామేధావులు ఇవతలకు వచ్చి తమ ప్రజ్ఞాగరిమను లోకానికి చాటడానికి వెనుదీస్తున్నారనిపిస్తుంది.

అవిధంగా భారతదేశ విజ్ఞానికులలో చెప్పుకోదగ్గవారిలో ఒకరు మన ఆంధ్రదేశంలోనే యుండడం మన అదృష్టం.

లేబరేటరీ హాలులో క్రింద నాపరాతిని, కుంపటిపై నున్న మూకుడులో అట్లకాడతో ఏవో పదార్థాన్ని కలియత్రిప్పుతూ పరిశీలిస్తూంటే — ఎవరో పిరుపిరు చేస్తున్నది పిచ్చిపనా — లేకపోతే చంటిపిల్లవానిలాగ కుంపటి, నిప్పు, పెనంతో ఆడుకుంటున్నారా అనిపిస్తుంది. ఆమూకుడులో ఉడుకుతున్న పదార్థాన్ని పరిశీలిస్తున్నప్పుడు — ఉండి ఉండి ఒక్కసారి వచ్చిన మ్యాటరును సిద్ధాంతంచలె — ఏమో — ఈ పరిశీలనలో మానవాభ్యుదయానికి ప్రపంచకళ్యాణానికి దోహదమయ్యే ఏనూతన శక్తివచ్చి పడ్తుందో అన్నట్లుగా, ఆ వ్యక్తిని గురించి తెలిసినవానికి తెప్పకుండా గోచరించి తీరుతుంది.

లేబరేటరీలో ఆయన కూర్చుని పరిశీలన చేస్తున్న ఆకారాన్ని, లేబరేటరీలో యుండే విద్యార్థులు చుట్టూచేరి, ఆకంపటిపైవున్న చూచి తమ అనుమానాలు, సంతసనును వెలిబుచ్చుకుంటూయుంటే, చూచే వారికి ఎంతో ఆనందంగా యుంటుంది. ఆయనను చూచేవారికి — ఈ సన్ననిపల్లని మూర్తిలో "విశ్వరూపాన్ని" ప్రసాదించేటంత విజ్ఞానం ఎక్కడదాగియుందో అనిపిస్తుంది. ఆయనే శ్రీ కాశీపట్నపు కొండయ్యగారు.

ఆయనొక నిరాడంబర జీవి. సన్నగా నల్లగా పొడవుగా యుంటారు. ఆ నల్లటి శరీరచ్ఛాయపై ఆయన ధరించే తెల్లటి ఖద్దరు పంచి, లాల్చీ, కండువా, ఎంతో అందాన్నిస్తాయి. ఈయనతో మాట్లాడుతున్నప్పుడు ఎంతో సరదాగా, ఉత్సాహంగా యుంటుంది. వారు మాట్లాడే ప్రతిమాట వెనుక ఏదోఒక గొప్ప సిద్ధాంతం దాగియున్నట్లు కనబడుతుంది.

ఒకసారి మనదేశ దారిద్ర్యాన్ని గురించి ముచ్చటిస్తూ, "ఏలాగు పోగుంది — దేశంలో దారిద్ర్యం — సంభవమేనా?" అన్నారు. స్వరాజ్యంవచ్చినాకూడా అయినా అసంభవమని వాదిస్తారు. ఎందుచేతనంటే, "దారిద్ర్యంచేత బాధపడే కొందరు ఆనాయక వ్యక్తుల అభిప్రాయాలు ఏనాటో కొందరు తెలివైనవారిచేత నాటింపబడ్డాయి. అందుచే కొందరు భాగ్యవంతులుగను, కొందరు దరిద్రులుగను ఉన్నారు. ఒక దరిద్రుడు ఏనాటికైనా ఒక భాగ్యవంతునిగా అయ్యాడంటే, భాగ్యవంతులలోని ఒకడు క్రిందికి దిగిపోయాడన్నమాట. అంటే, వ్యక్తులు మారినా స్థానాలుమాత్రం ఎక్కడివి అక్కడే యున్నాయి." అని అంటారు. "లేదా — దేశంలో దారిద్ర్య మనుపదం వినబడకుండా యుండాలంటే, రసాయనదేశంగా పనిచూడాలి. అట్టి విజ్ఞానాన్ని సాధించితీరాలి" అంటారు. వీరు ఇండియను కెమికల్ సొసైటీ సభ్యులు కాకపోయినా, కెమిస్ట్రీ దేశానికి చాల అవసరం, అని నమ్మినవారిలో ఒకరు.

సత్యాగ్రహమంటే ఇంకా భారతదేశం నవీనమైనని రోజులవి. త్యాగమంటే ఏ రూపంగా — ఏ లాగ యుండాలో — ఆయునాలుగేని భారతీయులు బ్రిటిషు ప్రభుత్వంతో పోట్లాడవలెనని ఎవరికీ తెలియదు. గాంధీ క్రొత్తగా లేవదీసిన సత్యాగ్రహోద్యమం ప్రారంభమైంది. భారతజాతికి స్వాతంత్ర్యం నుంచీ "అనేక మాటలు చెప్పడమనేది గొప్ప అవమానం." బ్రిటిషు ప్రభుత్వంవారు ప్రథమ ప్రపంచ సంగ్రామంలో భారతీయుల సహాయమును కోరుకొన్నారు. గాంధీజీ కొన్ని షరతులతో సహాయపడి, బ్రిటిషువారి విజయానికి తోడ్పడ్డారు. కాని యుద్ధానంతరము బ్రిటిషు రాజకీయవేత్తలు వేసిన ఎత్తుగడలు, భారతజాతి కోపానికి కారణమైనవి.

ఆరోజులలో సత్యాగ్రహ త్యాగమువేసి, సత్యాగ్రహసమరంలో ఉత్సాహంతో పాల్గొనిన వారు బహుకొద్దిమంది. మా పశ్చిమ గోదావరిజిల్లాలో పాల్గొన్న శ్రీ దండు నారాయణరాజు గారి మొదలైన తొమ్మండుగురు నాయకులతో పాటు అందులోను శ్రీ కాశీపట్నపు కొండయ్యగారు ఒకరు. వీరు తమ స్వాతంత్ర్యాన్వేషణమైన జీవితమును ఈ ఉద్యమంలోనే ప్రారంభించారు.

1930-32 జాతీయోద్యమంలో వీరు చేసిన కృషి అమోఘము. పశ్చిమ గోదావరి జిల్లా ప్రఖ్యాతిని నిలబెట్టిన మహాపురుషులలో ముఖ్యులని చెప్పవలసి యుంటుంది. ప్రభుత్వము కాంగ్రెసును అక్రమ సంస్థగా ప్రకటించి, కాంగ్రెసు నాయకులను కారాగార బద్ధులను చేస్తోంది. ఒక ప్రాంతల ప్రజలలో భీకర సంఘర్షణ — లాఠీచార్జీలు — రక్త ప్రవాహాలు జరుగుచున్న రోజులు. ప్రజలు సత్యాగ్రహోద్యమము యొక్క ఆర్తి శక్తి ఈ ఉద్యమం ద్వారానే గ్రహించారు. ఇంటింటికి సత్యాగ్రహ సందేశం అందించి తీరాలనే పట్టుదల ప్రతీ కాంగ్రెసువాది హృదయంలోను నాటుకుపోయింది. ఆత్మరక్షణ కూడా చేసుకోలేని నిస్సహాయ స్థితిలో నున్న ప్రజలు, నెత్తురు కండ్లు చూస్తూ తమ సామ్రాజ్యాధిపత్యాన్ని రుచి చూపిస్తున్న ప్రభుత్వ ధాటికి నిలువలేకపోయారు.

ఈ నిస్పృహనుండి ప్రజలను తప్పించడానికి ఉత్సాహపూరితమైన ప్రబోధము అత్యవసరమయింది. వెంటనే "వీరభారతి" వెలిసింది. శ్రీ కొండయ్యగారు దానికి ఆధిపత్యము వహించారు. తెల్లవారేటప్పటికి వచ్చినదేవి ఊరూరా పంచబడేవి ప్రతులు. ఎక్కడనుండి వచ్చేవో, ఎవరిదగ్గర నుండి వచ్చేవో కూడా ఎవరికీ తెలిసేదికాదు. ప్రభుత్వంవారు పట్టుకోవడానికి పట్టుదలవహించి పరాభవం పొందారు. విజ్ఞానాన్ని వెలారించిన ఆ వీరభారతి సంపాదకులు శ్రీ కొండయ్యగారేనని తెల్పితే, నేటికీకూడా ఆంధ్రదేశంలో అనేకులు ఆశ్చర్యపోతారు. ఆరోజులలో శరీరంలో బలంలేని ఈ సన్నని వ్యక్తి పగలనక, రాత్రనక, ఎండనక, వాననక కాలినడకను పల్లెపల్లె ఏలా తిరిగారా అనిపిస్తుంది. నేటికీ శ్రీ కొండయ్యగారు పల్లెటూళ్లలో ప్రత్యక్షమయేసరికల్లా, నాటి ఉద్యమంలో చేయూడు వారోడుగా పని చేసిన యువకులు గురుభావంతో, పితృప్రేమతో, సోదరవాత్సల్యంతో, నాయకాగ్రణియందు వుండవలసిన గౌరవభావంతో చేతులెత్తి నమస్కరిస్తారు. ఈయన చేతి క్రింద ఉద్యమం రోజులలో తర్ఫీదు పొందిన యువకులకు నేటికీ అపారమైన భక్తి. ఈ ఉద్యమంలో వీరికి ప్రభుత్వం 1932 జూలైలో ఒక సంవత్సరము కారాగారవాసశిక్ష ప్రసాదించింది. 1932 లోనే వీరు లాఠీచార్జికి కూడా గురియైనారు.

శ్రీ కొండయ్యగారు గొప్ప భాషావేత్త. వీరు మాట్లాడినా, వ్రాసినా వినడానికీ, చదవడానికీ సునిశ్చితమైన తెలుగు ఎంతో అందంగా ఉంటుంది. వీరు మానవుని నిత్యజీవిత విధానంలో పాటు మనభాషలో కూడా విప్లవంవచ్చి తీరాలంటారు. వీరు సంపాదకత్వము వహించి చాలకాలము నడిపిన "విజ్ఞానం" పత్రిక వారి భాషలో చక్కని మచ్చుతునుకలను నిలుపుకొన్నది. ఈ పత్రిక కొనసాగక పోవడము ఆంధ్రుల దురదృష్టము తప్పదు. వీరికి ఆంధ్రుల మీద ఆంధ్రభాషమీదయున్న అపరిమితమైన గౌరవము. వీరు ఉద్యోగరీత్యా కాశీలో యుంటున్నప్పటికీ తమ 'విజ్ఞానం' పత్రికను స్వచ్ఛమైన తెలుగులో అచ్చువేసి భాషాసేవచేసి నిరూపించారు. వీరు తమ మిత్రులను ఇంగ్లీషు వచ్చినప్పటికీ తెలుగులోనే మాట్లాడాలి, వ్రాయాలని హెచ్చరిస్తూ యుంటారు.

వీరు రచించిన "విశ్వరూపము" అనే మహాగ్రంథము ఆంధ్రాయూనివర్సిటీ వారిచేత ప్రకటింపబడింది. వీరు వ్రాసిన "ఆఫ్రికా సంగ్రామము" అను పుస్తకంలో సామ్రాజ్యవాదుల పన్నాగములు చక్కగా నిరూపింపబడింది. (సశేషం)

కిరణాలు
"బీర్బల్"

వార్తలకున్న ఇన్సాల్టివ్ అనే గుణం సత్తాలిగిపోయి రంగూన్ నుంచి రెండు వృత్తాంతాలు తెలిసినవి. కౌన్సిల్ నవిన్ అనే వాడు బర్మా రక్షక సేవావ్యవస్థ ముఖ్యుడు. మొదట్లో పోరాడినవాడు. ఇప్పుడు బ్రిటిషువారితో కలిసి పోయినాడట.

ఇండియన్ నేషనల్ ఆర్మీ మేజర్ జనరల్ పేరేమో చెప్ప లేదు. యుద్ధ ఖైదీలుగా చూస్తామనే హామీపైన మాత్రమే వద్ద బ్రిటిషువారికి లొంగిపోయినాడట. సుభాస్ చంద్రబోసు ప్రభువుగా ఉన్న ఆజాద్ హింద్ ప్రభుత్వం 1943 అక్టోబరు నుంచీ యథా ప్రభుత్వంగా స్థాపన అయిందనీ జపాన్ థాయిలాండ్, నాన్కింగ్, మంచుకో ప్రభుత్వాలతో రాజకీయ సంబంధాలు ఏర్పడి ఉన్నవనీ ఆజాద్ భారత జాతీయసేవకు స్వంత పతాకము, విశిష్ట వేషము ఉన్నవని అందువలన అంతర్జాతీయ మర్యాదల ప్రకారం యుద్ధఖైదీల హోదాలో చూడవలెనని ఆ మేజరు జనరల్ నివేదించినాడట. అంతర్జాతీయ న్యాయవిధం తెలిసిన వాడెవడూ ఇది కాదనడు. ఈ మాదిరి పోరాడినవారిని కక్షిదార్లుగాను యుద్ధ బందీలుగాను జర్మన్లు పరిగణించారు.

టిటో మనుష్యులు యుగోస్లావియా పోరినపుడు కక్షిదార్ల హోదా అడిగారు, లభించింది. జర్మన్ ఆక్రమణ సైన్యాన్ని నిరోధించిన పోలిష్ హోం ఆర్మీకిన్నీ ఆ హోదా లభించింది. అప్పట్లో ఖైదు పడిన జనరల్ బోర్ విడుదలై లండన్లో ఉండటమే ఇందుకు నిదర్శనము.

తమతో బర్మాలో పోరాడిన భారతీయులను బర్మావారిని బ్రిటిషు వారు అంతర్జాతీయ మర్యాదలను కాదని మరో విధంగా చూడగలరా?

సుభాస్ ఏమౌతాడు?

దీన్నిబట్టి అనేకులను మనలో ప్రశ్న బాధిస్తున్నది. సుభాస్ బాబు ఏమౌతాడు? ఆయన బ్రిటిష్‌వారికి చిక్కితే జర్మనులు జనరల్ బోర్‌ను చూసినట్లు చూస్తారా? లేక ఐరిష్ దేశభక్తుడు సర్ రోజర్ కేస్‌మెంటును, లాగా బలిగొనే సాహసిస్తారా? ఈ మధ్యనే జెరూసలేం గ్రాండ్ ముఫ్తీ అమీన్ ఎల్ హుసేనీని అరెస్టుచేస బ్రిటిష్‌వారికి వప్పగించటమూ, ఇరాక్ మాజీ ప్రధాని జనరల్ రషీదాలీకి స్విట్జర్లాండులో ఆశ్రయమివ్వక పోవటమును బట్టి కొంత ఊహా చర్చకు ఈ సందర్భంలో వీలు కలుగుతుంది. సుభాసు బాబు విమానం కూలి చనిపోయినట్లు అబద్ధపు వార్త తెలిసినపుడు కాంగ్రెసు అధ్యక్షుడున్నూ గాంధీగారున్నూ బోసుగారి తల్లికి సాంత్వనం తెలపటాన్ని బట్టి ఆతడి ప్రస్తుత పద్ధతి సూచించనివారు కూడా అతణ్ణి గాఢదేశభక్తుడుగా భావిస్తున్నారనేది స్పష్టమౌతున్నది. కనుక ఇండియన్ నేషనల్ ఆర్మీ మేజర్ జనరల్ వేసిన ప్రశ్నావిషయాన్ని భారతలోకం ఉపేక్షించి ఊరుకోలేదు.

సుభాసబోసు తన రాణువలకు ఇంకా సేనానిగా ఉన్నాడనీ, బాంకాకు ముఖ్య క్షేత్రంగా ఉన్నదని ఏసోసియేటెడ్ ప్రెస్‌వల్ల ఇంతలో తెలుస్తున్నది. జపాన్ ఓడే పక్షంలో సంభవించేచిక్కులు చాలా కన్పిస్తున్నవి. సుభాసబోసును వప్పగించమని బ్రిటిషువారు గద్దిస్తారా? జపాన్ బేషరతుగా లొంగిపోయే షరతుల అంగీకరించటమే అవుతుందేమో!

కావచ్చునా? కాని ఈలోగా సుభాస్ బోసు ఏనా ప్రభుత్వానికి పట్టుపడి పోతేనో? అప్పుడు మార్షల్ చాంగ్ కై షేక్ ఇదకాటంలో పడతాడు. బ్రిటిష మిత్రులను సంతోష పెడతాడా? భారత లోకాన్ని రోషపెడతాడా? లేక సుభాసబోసు మళ్లీ అంతర్ధానం నెంది మందిరోజులు వచ్చేవరకున్నూ అజ్ఞాతముగా ఉండిపోతాడా? విస్మయావహమైన ఉదంతాలు జరగవచ్చుననిపిస్తున్నది.

సైన్య సభ్యులు

కార్యనిర్వాహకవర్గ సభ్యుల విషయమై సరించి కొన్నిసంశ్లేషితం సర్. సి. పి. రామస్వామి అయ్యరుగారు నిర్వచించి ఉన్నారు. అప్పట్లోగాని అనంతరంగాని ఎవరూ కాదన్నదిలేదు. గనుక ప్రమాణంగా ఎంచుకోదగ్గ నిర్వచనం ఇది.

కార్యనిర్వాహక వర్గంలోని అధికారేతర సభ్యులను అధికారేతరమైన అభిప్రాయాలను సరిగా తెలిపే ప్రభుత్వ సభ్యులను విశదపరచవలెనన్నీ ప్రభుత్వ సభ్యులను విశదపరచవలెనన్నీ ప్రభుత్వ వ్యవహారాల్లో ఏర్పడ్డ అనుభవంతో మిళితం చేసే ఆ అభిప్రాయాన్ని ప్రజలకు వివరించకరించవలెనున్నూ ఆశించి కర్తవ్యము కలిగుంటున్నారని సర్ సి. పి. గారు చెప్పి ఉన్నారు. అయితే సైన్యాయి కార్యనిర్వాహక సభ్యులో ఏ ఒకటి నలుగురు బాపల్యచేష్టలు మాస్తుందేటో ఉపసరిపాటులు

అళియరామరాయలు

శ్రీకృష్ణదేవరాయలవారి యల్లుడు అయిన అళియ రామరాయలువారు రాజ్య పాలనచేస్తూ వుండగా ఆ సమయమందు బహునాళ్లనుండి వరపలివారి సంస్థానం నాకర్లు ఇద్దరు పురుష్కులు వుండిరి. ఒక గెనమందు రామరాయలవారు చమురుచేసి యుండెరి. ఆ చమురులో నా పురుష్కులున్నూ వచ్చి యుండెరి. ఆ సమయమందు ఆ చమురు పండెపోతూవుండగా చూచి యీ సురకలు వుమ్మివేసిరి. అదిచూచి వీరికి ద్వేషులైన వారు రాయలవారితో చెప్పి వీరు యీ ప్రకారం చేస్తూవున్నారు. మనకిందువులను సమగ్రం పరాభవతారం. కనుక మేము కాలిచేదేవన్ని వీండ్లు యీ ప్రకారం తిరస్కారంచేసిరి గనుక వీరు సంస్థానంలో వుండేటందుకు యోగ్యులుకారని బహు విధాల రాయలవారితో చెప్పిరి. గనుక రాయలవారు సంగతి మనస్సులో వుంచుకొని వారిని నగరిలోకి వచ్చేది అడ్డగింపుచేయించిరి. కనుక అందునిమిత్తం వారు గనిలుమనస్సు ప్రకారం పోవలెనని కాముకుని వుండిరి. ఇట్లు రెండుమూడు నెలల పర్యంతం జీతం ముట్టేటందుకు లేకపోయినందున వాండ్లు యెక్కడపోయే టందుకు వల్లలేక ఆవశ్యముద్యోవేళలకు రాయలవారితో చెప్పి అంపించినది యేమంటే మేము మాజనాలతో సహావుండి చాలా దినములు ఆయెను. మాకు జీతం ముట్టలేదు. జనులు పెచ్చానను లేక శ్రమ పడుతున్నారు గనుక జీతం ముట్టేటట్టుగా దయచేస్తే యిక్కడనుంచి లేచి రెండో జాగాకులేచి పొయ్యేము. అని విన్నపం వ్రాసివుని వుండిరి. అది రాయలవారు చూచి వుత్తరం వ్రాసి పంపించినదియేమంటే నగదుజీతం ముట్టేటట్టుగా లేదు. ఏమైనా నండిబంగరు మొదలయినవి వుండేవిచూచి మీ లెఖకు సరిగా అంపించుకున్నామని తోడ వ్రాసి పంపించినతరువాత వాండ్లు ఆ కాకీదు చూచుకుని 'నండిబంగారు వస్తే యీకలు కాకపోతున్నదా!' అని తెలుసుకుని 'తమదిత్తానకు యేమి పార్షంగా అంపించినా తీసుకునేది సరియని తిరిగి విన్నపం చేసికున్నందున అందునిమిత్తం ఒక ఆలోచనచేసి వాండ్లకు యివ్వవలసిన జీతమునకు సరిగా బంగారు తూపించి దానితో పంది ఆకారంచేయించి వాండ్ల తావుకు పంపించేవేళకు వాండ్లు ఆ సువర్ణపందిని చూచి నిండా ఆశ్చర్యపడి ఆ రాత్రి ఆరాత్రి ఆ పందిని ఆ తావులో కూడా మిద్దెకు కట్టి కేవలంగా విస్తారం పాదరక్షలు మొదలయినవి ఆ పందితో కూడా కట్టివుమ్మెసి రాత్రికి రాత్రే తమ జనాబచ్చాలతో కూడా పల్లి భాగం నగరానకు (హైదరాబాదునకు) పోయిరి. అక్కడవుండిన ప్రభువుతో తమ విషయమై జరిగించిన యావత్తమానం యావత్తూ చెప్పి జాత్యగి మానం ఉంచవలెను గనుక మేము యీ ప్రకారం చేసివచ్చినాము. మీరు గానా ప్రబలులు గనుక ప్రయత్నం భావిగా చేయవలెనని చెప్పగా వారు యీ వర్తమానం ఢిల్లీపాదుశాహావారికి వ్రాసిపంపించినందువల్ల అక్కడ పాదుశాహా చేసేవారు యీ వర్తమానం యావత్తూ మనస్సుకు తెచ్చుకొని కొన్నాళ్లు జరగిన తరువాత ఫౌంజును జమచేసి యావత్తు ఫౌంజును భాగానగరానకు పొమ్మని సెలవిచ్చిరి. అదే ప్రకారం ఫౌంజు యావత్తూ భాగానగరం చేరినంతల్లో భాగానగరం యొక్క ఫౌంజులున్ను జమఅయి యింకాకొన్ని ఫౌంజులున్ను జమఅయి ఆసెగొంది నర పతియయిన అళియ రామరాజువీడికి యుద్ధానికివచ్చిరి. రాయలవారున్ను తమ ఫౌంజుతోకూడా సిద్ధంఅయి యుద్ధప్రవృత్తికి ఆరంభించి ఆరునెలల పర్యంతం యుద్ధంచేసి ఆయుద్ధంలో అళియ రామరాయలవారి శిరస్సుఛేదం చేసినందున రాయలవారి ఫౌంజు యెక్కడి వక్కడ పలాయనం ఆయెను. ఆ తర్వాత ఆనెగొంది ఠాణావేసి నాల్గుతట్ల రాజ్యం బందోబస్తుచేసి తమ తరఫున ఠాణాచేసే నిమిత్తం సర్దార్లను నియామకం చేసిరి. అప్పుడు గౌతమాశ్రమం పర్వతానకు ప్రతి నామమయిన గొత్తికొండల బగతాపిగొత్తి యీ వంశీన రెండు పేర్లువుండెగా జనులు అక్షరాలులోపంచేసి గుత్తి అనేపేరు వాడుకుంటూవుండిరి. ఆగుత్తి దుర్గానికి దొరుష్కులదగ్గరనుంచి మీరుజుములా అనే సర్దారుడు దొరకవాడువచ్చెను. ఈ గుత్తి దుర్గంమీద రాయలవారి తట్టునుంచి భారీ ఫౌంజుతోకూడా తిమ్మరాజు అనే ఆయన వుండెను గనుక 12 సంవత్సరాలు యుద్ధం చేసి వప్పటికిన్ని యీ గుత్తి దుర్గం సాధించడం కేవలం కష్టంగా వున్నందున అప్పుడు మీరు జుములా అనే సర్దారుడు వక యుక్తి చేసి గుత్తిదుర్గంమీదవుండే తిమ్మరాజుకు చెప్పిపంపించినది యేమంటే 'మీ సంస్థానం మీకే వుండేటట్టు మేము ఢిల్లీకి అర్జీ వ్రాసియుంటిమి. ఆజ్ఞేప్రకారం వారికే వుంచవలసినదని సెలవువచ్చినది. సిపాదుషాహాగారి దగ్గరినుంచి ఫర్మానాలు (అధికారపత్రికలు) వచ్చివున్నవి. కనుక మీరు మాత్రం యిక్కడి దనకా దయచేస్తే మీ దర్శనమాత్రం చేసుకుని మేము వెళ్లిపోతూవున్నాము. అని చెప్పి పంపించిరి గనుక అందునిమిత్తం ఆరాజు తన ఫౌంజును దుర్గంమీదనేవుంచి కొంచెం ఫౌంజుతోకూడా భేటీనిమిత్తం దొరుష్కుల దండుకువచ్చెను. అతిమ్మరాజు వారు తమ ఫౌంజులోనికివచ్చిన తరువాత ఆయనను ఖైదుచేసి గుత్తి దుర్గంమీదనున్న ఫౌంజుకు చెప్పిపంపించినది యేమంటే మీ దొరలు మాకు వశాను (అపజయం) ఆయెను. మీరు మాకు నిమిత్తం దుర్గాన్ని విడచి వున్నాము. మీరు దిగివచ్చి మీ జీతాలు మాకు కావలెనంటే మీ జీతం నిస్తామని చెప్పి పంపించినందున ఆ మాటకు ఫౌంజు వారు లేచి మేము యుద్ధంచేసే సవ్వడి తెల్పునని సమగ్రం ఫౌంజు దుర్గం దిగివచ్చి ఆ వరకు కావచ్చును గదా యని... గివచ్చిరి. ఆ వరకు 'మీరు జుములా' గుత్తి దుర్గం ఠాణావేసుకుని వీరికి మాత్రం కాకకీలు కాయం చేసుకుని రాజులు మాత్రం భాగానగరానకు పంపించిరి. ఆ వరకు 'మీరు జుములా బహాదరు' అనే సర్దారుడు తన తట్టునుంచి 'మీరు మస్తాను' అనే ఆయనను దానివుంచి తాను తన ఫౌంజులో కూడా సంకిలోని కర్నాటక జాగాలు ఠాణాలువేసే నిమిత్తం పోయెను. ఆ తరువాత దినకాలు దినేదినే ప్రాబల్యాలు అవుతూ వచ్చిరి.

కసాక్కదానూ? తిరుగుబాటువాస్తా?—సుభాస చంద్రబోస్ ఏమౌతాడు?—డాక్టర్ ఖరే గాంధీజీ—సర్ ఫిరోజ్ ఖాన్.

గాంధీజీ కాంగ్రెసు వేళ పరుగాతున్నట్లు తోస్తున్నది. కొత్త ఏడుగనెంట పడే ముసకం లాగా సర్ ఫిరోజ్ ఖాన్ దూనుదు విసవసంగా గాంధీజీ వెంట పడ్డాడు. మహాత్ముడుతో అగిపోవాలని సాన్ ఫ్రాన్సిస్కో నుంచి శంఖు ఊది ఊది లండన్ పోయి అక్కడనుంచిన్నీ అదే ఊరు దున్నాడు. ఇంతలో ఇక్కడ స్వదేశంలో డాక్టరు అంబేద్కరుగారు చిన స్వరపాల కల్పితమైన రాజ్యాంగంలో కొన్ని నలుసులు మాపినందుకు ఫక్కర్ బాబా మీద ఒంటికాలిమీద లేచి జబ్బ చరుస్తున్నాడు. ఈ మధ్యనే ఒక ఆంగ్ల భారత దైనందిన పత్రికకు లేఖ వ్రాస్తూ అందులో ఫక్కర్ బాబాకు ఆదివాసులంటే నిజంగా మక్కువలేదని తనకునుటుకు స్పష్టంగా నిరూపించుకున్నాడు. ఆదివాసులకోసమే ఫక్కర్ బాబా జీవితభాగం విశేషించి గడిపినా, ముస్లిములకు లభించిన ప్రాతినిధ్యం మొదల్లో కొంత ఆదివాసులను సంపాదించటం లేదని బాబా సాహెబు అంబేద్కరుగారు ఫక్కరు బాబాను దుయ్యబడుతున్నారు. ఫక్కర్ బాబా చూపుతున్నావసేయీ అనుపకారి వైఖరిని తన చేష్టలలోనే ఏకరీభోరి పోల్చుకుంటూ దుఃఖభూయిష్టలో కానికి ఏనాడూ సేవ జగద్గురువునని చెప్పకోలేదని ఫక్కరుగారికి మిన్నవిస్తున్నానని, అయన వ్రాసుకున్నాడు. నా అల్పశక్తికి అస్పృశ్యుల ఉద్ధరించువాలు. ఫక్కరుగారి ఉమ్మలనుంచిన్నీ గాంధీగారి ఉమ్ములనుంచిన్నీ అస్పృశ్యులను కాపాడగలిగితే అదే నాకు సౌభాగ్యమని ఆయన వ్రాసుకున్నాడు. అలా కాపాడి అస్పృశ్యులకు ఎవరికి అరణం ఇస్తారో! ఫక్కర్ బాబా ఈ ఉమ్ముల విషయానికి జవాబివ్వక పోవచ్చును. కాని సంయుక్త రాష్ట్రాలనుంచి ప్రతి వాక్యం వినపడుతున్నది. అంబేద్కరు అశ్రద్ధగా ఉండి సానుభూతియేమీ చూపకపోవటే తెలుపుతూ ఆయనలోని జాతీయ దృష్టి ఉంటే ఇప్పటి షెడ్యూల్డు క్లాసెస్ నామినేటెడ్ సభ్యుల స్థానే కేంద్ర శాసన సభలో భంగీకులముని ఒకణ్ణి నియమించేలాగు చూడమని యు. పి. భంగీ పంచాయతీ గారు అంబేద్కరును సవాలుచేస్తున్నారు. ఇది ఎదురు చెప్పడు గాదండి. ఇదంతా గాంధీ-ఫక్కర్-భంగీ కుట్రఅని అంటే న్నారుగారంటే మనం ఏమాత్రము అక్కరపడవలసింది లేదు.

మరొకరకంగాను కార్యవర్గ సభ్యులు డాక్టరు ఖరేగారు జోరుగా పోరాడుతూ ఉన్నారు. బొంబాయిపత్రిక ఒకటి చెకబెకలాడు భేకమన్నదని ఆ కోపం వచ్చి బహిరంగ సమర్థితమైన సమారంగణం ఊహించుకొని విజయలక్ష్మి, గాంధీగారు, భూలాభాయిదేశాయి, సమస్త భారతీయులు మొత్తంలో ఉన్నారని చుట్టజుట్టిశారు. ఆ పత్రికా సంపాదకునికి లేఖ వ్రాసి చెప్పుకున్నారు. తాను భేకమైనే యీ పైన చెప్పిన్న వారందరు నూరెండు భేకాలతో చెకచెకలాడు భేకాలేనని ఆయనివాదకు, స్వాతంత్ర్యం సిద్ధించని పరతంత్ర దేశంలో ప్రతివాడున్నూ కూపస్థ భేకాయని అంటూ ఉన్నాయన. సర్వోత్తమ పత్రాలకు ఖరేగారు ఒప్పుకుంటే వీర్బల్ ఆక్షేపణ ఏమీ ఉండదు.

భారత ప్రభుత్వ విభాగాలు పరిపాలన కోసమని సైన్యాధిపతి కార్యవర్గ సభ్యులకు అతిం శాఖలు ఇస్తారు. ఆ పనితో రోజులు గడవకపోతే పనిలేక బాధపడుతున్న ఆ సభ్యులు కసరత్తు చేయవచ్చును లేదా స్వంతవేసుక మచ్చట్లు తీర్చుకోవచ్చును. భారతలోకం వాటివంటివి అంతకుమించి ఏమీ ఆశించటం లేదు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madars.

భారతభూమిలో డొక్కలకరువులు

1943 లో అపూర్వంకాదు; 1630 నుంచీ ఉన్న పెటకమే

1630 లగాయతు దేశంలో వాటిల్లిన పెద్దకరువులగాథ ఈ దిగువన ఉటంకించబడింది 1943 కరువునుగూర్చిన వుడ్ హెడ్ కమిటీవారి నివేదికవల్ల మన అభ్యుదయం ఎంతవరకువచ్చింది తెలుస్తున్నది. భారతేతిహాస ప్రమాణగ్రంథాలనుంచి ఈ సంక్షేపాలు ఎత్తి వ్రాయబడినవి.

1630-గుజరాత్ కరువు

"ఈ పరగణా అంతటా ఒకటేకరువు. ఇంతకు ముందు ఏనాడూ ఇంత కాటకం వచ్చిన దాఖలాలేదు. అనావృష్టివల్ల దేశం పూర్తిగా ఎండుకు పోయింది. పూర్వపు ధరలకన్న పదింతలు పెట్టినా నాకెవళ్ళు సాలెవాళ్లు, చేతిపనులు చేసుకునే పేదవాళ్ళు గింజలు దొరక్క, సహాయంలేక, పొలాల్లోనే సాగిలబడి జీర్ణించిపోయారు. ఏ దారిని పోయినా జనం మూకలు మూకలుగా ప్రాణాలకు తెగించి కనిపిస్తున్నారు. తిండికోసం గాలిస్తూ ఎవరినీ విడవట్లేదు. నా స్థిరాల బంధువులు దెబ్బలు తిని కుంటా రావట్లేదు. ఉత్తరాలు సరిగా చేరట్లేదు."—సూరత్ ప్రెసిడెంటు 1630 డిసెంబరు 1 న కంపెనీకి వ్రాసినది.

1770 - వంగక్షామం

జనాభాలో మూడో వంతు కోటి మంది మరణించారని చెబుతారు. 1770 వ సాలు క్షామం అనే పుస్తకంలో బంకిం చంద్రచటర్జీ ఇలా వ్రాశాడు:

"ఆకాశం ఆక్రందనాలతో ప్రతిధ్వనించింది. ప్రజలు మొదట్లో బిచ్చమెత్తుకున్నారు. కాని బిచ్చం పెట్టేదెవరు? ఇంతలో రోగాలు వచ్చినవి. పశువులను అమ్ముకున్నారు. వ్యవసాయ పరికరాలు అమ్ముకున్నారు. దాచుకున్న విత్తనాలే తినేశారు. ఇళ్లూ పొలాలూ అమ్మేసుకున్నారు. కూతుళ్ల నమ్ముకున్నారు, కొడుకుల నమ్మారు. ఆఖరుకు పెళ్లాలను కూడా అమ్మివేశారు. కాని కొనే వాళ్లెవరు? అందరూ అమ్మేవాళ్లే. ఎందరెందరో ఉపవాసాలతో ... ... ఆకలికి తల్లడిల్లి ప్రాణాలు విడిచారు. మిగిలిన వాళ్ళు రోగాలువచ్చి మిగిలినవాళ్ళు చచ్చారు. ఏక్కడ చూచినా కలరా మశూచి అంటురోగాలే..."

అబె రాయ్నల్ ఇలా వ్రాశాడు: అభాగ్యులు దినం వేలకొద్దీ వచ్చేవాళ్ళు పాలిపోయి, బక్కచిక్కి, నీరసపడి, నడుస్తూ లేస్తూ మూర్ఛపోతూ పల్లెటూళ్ళనుండి వచ్చేవారు ... బజార్లలోను కనబడేవారు. గంగానది శవాలతో తేలింది. పొలాలు, పుంతలు శవాలతో నిండినవి. అంటురోగాల గాలితో గాలినిండి పోయింది. కాని విశేషమేమంటే ఇంత ఘోరంగా కరువు వచ్చినప్పటికీ, ఇంత ప్రజాసమూహాయమూగా ప్రాణాలు నిలుపుకో వలసిన వారైనప్పటికీ నిమ్మకు నీరెత్తినట్లుగా, చిమ్మగా, ఏమీ చేయకుండా పడిఉన్నారు. బతకటానికైనా ఏమి చేసినవారు కారు. తెల్లవాళ్లకు, అందులోను ఇంగ్లీషువాళ్లకు ధాన్యపుగాదెలు ఉండేవి. వీటిజోలికి వచ్చేవారు కారు. అలాగే ఇళ్ల వేపుకూ వచ్చేవాళ్లు కారు. ఎక్కడా తిరుగుబాటు లేదు. దంపడాలు లేవు. ఏమాత్రం దౌర్జన్యమూ లేదు. ఈ నిర్భాగ్యులు ఏదైతే అదే జాలని, దొరకని తిండికై సెంపర్లాడి ప్రశాంతంగా యముడి కోసం ఎదురుచూలుస్నారు చేసుకుంటూ ఉన్నారు." ప్రకృతి క్రౌర్యానికి తోడు అధికార్లు చేతకాకను, డబ్బుకు మోహపడి ప్రజలకష్టాలను ఎక్కువచేశారు.

1866 ఓఢ్రదేశం కరువు

ఓఢ్రదేశంలో పదిలక్షలు మొదలు 20 లక్షలదాకా చచ్చిపోయారు. ప్రభుత్వానికి ఈకరువు రిలవని తలంపుగా వచ్చినట్లునిపించింది. ధరలు బాగా నిరాకీగా ఉంటి ధాన్యం అమ్మేసుకున్నారు. 1865 లో వర్షాలు పడకపోయేప్పటికి ధాన్యం తరుగుతుందని భయం వేసింది. ఈ సమయం బెంగాల్ లెఫ్టినెంట్ గవర్నరు సర్ సెసిల్ బీడన్ ది, ఆయన కౌన్సిల్ ది. కాటకం అనేది ఎక్కడా వచ్చినా లేదని హామీ ఇచ్చారు. ఏమినెలలవరకు బియ్యం దిగుమతీ చేయనే లేదు. ఏమి కల్పించుకో కూడదనుకున్నారు. మే నెల వచ్చేసరికి పై ప్రాయి లార్డు లారెన్సుకు గాబరా వేసింది. అప్పటికే మించిపోయింది. ప్రజలు దారిద్ర్యంలేని పొలసాయుల్లాగా అయిపోయినారు. వరదలువచ్చి పూర్తిగా ముంచిపెట్టినవి. అనావృష్టివల్ల లేపించింది, వరదల్లో కొట్టుకుపోయిందని లారెన్సు వ్రాశాడు. జనాభాలో నాలుగోవంతు చచ్చారు. అక్కడ కూడా ఇంతకన్న దృష్టాంతం దొరకదు.

1876-78 డొక్కలకరువు

ప్రాణనష్టానికి ఈ ఘోర సంఖ్యకన్న చెప్పదగ్గది లేదు. రెండేళ్లవరకూ కరువు తప్పలేదు. మద్రాసు, బొంబాయి, మైసూరు, హైదరాబాదు రాష్ట్రాల్లో 2 లక్షల చదరపుమైళ్ల మేర వ్యాపించింది. 360 లక్షలమంది చచ్చిపోయారు. కరువు వెంటనే కలరా ప్రబలింది. జ్వరాలు అంటుకున్నవి. సుమారు 1650 లక్షలరూపాయలు సహాయకార్యాలకు వచ్చించినా బ్రిటిష్ ప్రాంతంలోనే లక్షలమంది చనిపోయారు. తాత్కాలికంగా 20 లక్షల ఎకరాలను సాగుచేసే వాళ్లు లేకపోయారు. జనరల్ స్ట్రేచీ కరువువిచారణ సంఘంవారు 1880 లో నివేదిక ఒకటి ప్రచురించారు. సహాయకార్యాలను సరిగా ఒకపద్ధతిని చేయించారు. తీవ్రంగా విమర్శలు సాగినవి. ఖర్చుకు సరిచి ప్రాణాలు కాపాడ యత్నించారు. సహాయ కార్యాల అజమాయిషీ నిక్కచ్చిగా జరుగుతూ వచ్చిందని ఇంపీరియల్ గెజిటీర్ ఇండియాలో వ్రాశారు.

1896-1900 కరువు

ఈ సమయంలో అనావృష్టి బాగా తీవ్రమైంది. "పల్లెటూళ్లలో నిలవ ధాన్యం లేదు. బంగారు, వెండి నగ నాణ్యాలు కన్పించకుండా పోయినవి." అని 1901 లో విలియం డిగ్బీ ప్రాస్పరస్ ఇండియా అనే పుస్తకంలో వ్రాశాడు.

సహాయ కార్యాలకు సరైన సన్నాహం లేని సంగతి 1901 లో విచారణ సంఘంవారు వక్కాణిస్తూ ఏ రాష్ట్రంలో గాని పనిపాటులు ఏవేవి తగినవో ఆలోచించి కరువు మొదట్లోనే ఏర్పాటు చేయలేదని వ్రాశారు. కొన్ని రాష్ట్రాల్లో నెత్తిమీదికి వచ్చే వరకున్నూ జాప్యం చేయడం రివాజైంది. డబ్బు జాగ్రత్త అతి అయింది. మొదట్లోనే ప్రజలకు సాయంచేసి ఉంటే వాళ్ళకు వాళ్లే ఏమన్నా చేసుకో గలిగేవారని విచారణ సంఘంవారు చెప్పారు.

1943 క్షామాలు

ఆపైన వచ్చింది 1943 డొక్కల కరువు. ఏమి జరిగిందో, ఎలాగో మనకు తెలుసును. కాని ఒక ప్రశ్నకు మాత్రం సమాధానం తెలియకుండా ఉంది. అలజడి చెయ్యకుండానా, పెనుగులాడకుండాను ఎందుకు కృశించి చస్తాము? భారత భాగ్యరుడు రవీంద్రనాథ ఠాకూరుగారు ఇలా పద్యం చెప్పారు.

"......... ఆరుగో అక్కడ తలలు వాల్చుకొని మూగవై నిలబడినారు.

"నూరు నూరేళ్ల నాటి క్లేశ దుఃఖాలు వెల వెల బారిన వాళ్ల ముఖాలలో కాపరం చేస్తున్నవి.

"బుజాల మీద బరువులు మోస్తారు. బరువులు నానాటికీ బరువెక్కుతున్నవి.

"ప్రాణంపోయేంతవరకు, మెల్లిగా వాటిని మీద వేసుకొని ఈడుస్తారు.

"తమపైన తరతరాలవారికని తమసంతతికి అప్పగింతలు చేస్తారు.

"దైవాన్ని శపించరు. దేవుళ్లను తలుచుకుంటారు, దూషించరు; క్షమిస్తరు. మనుష్యులను నిందించరు తమమీదతామే జాలి పడరు, ముక్కువ చూపరు.

"కొసిని గింజలుమాత్రం ఏదో విధంగా ఎలాగో తమ యాతనా ప్రాణాలను నిలుపుకుంటారు.

"ఆ కూస్తతిండికే ఎవరైనా దోచుకుంటే, ఎవరైనా బలవంతులు కన్నుకానక, క్రూరంగా అణగార్చుతూ, వాళ్ల ప్రాణాలు తోడివేస్తే న్యాయం చెయ్యమని ఏ రాజాగారి పోవలెనో వారికి తెలియదు.

"ఈ స్వరస్వరని నిట్టూర్పులు విడుస్తూ ఒక్కసారి స్ఫుటంగా దరిద్రనారాయణుని చేరబిలుస్తూ స్తిమితంగా భూశయనం చేస్తారు... అదుగో అక్కడ!"

కాని ఎప్పుడూ ఇలాగే ఉండలేదని 1631 లో సూరత్ లోని దచ్చివాని వ్రాతవల్ల తెలుస్తున్నది. "దారుణంగా బిచ్చం పెట్టవలదిగాని ఎవరూ వీధుల్లోకిపోలేదు. లేకుంటే ఖూనీ కానవచ్చును. దరిద్రులు బిగ్గరగా అరుస్తున్నారు: తిండిపెట్టండి లేదా చంపండి అని కేకలు పెడుతున్నారు."

ఎందువల్ల వచ్చింది మార్పు?

—ఏస్. ఐ. పి. పి.